ప్రజాశక్తి
మంగళవారం 14 అక్టోబర్ 2025
8 పేజీలు

విశాఖపట్నం

అనకాపల్లి

ప్రైవేటుకు రుషికొండ !

◆ భవనాలపై ఇఒఐ సహా మరో 9 ఎకరాలకూ 'టెండర్' ◆ 16 నెలల తర్వాత కూటమి ప్రకటన

రుషికొండపైగల భవనాలు (ఫైల్ ఫోటో)

ప్రజాశక్తి - గ్రేటర్ విశాఖ బ్యూరో

'అతని కంటే ఘనుడు ఆచంట మల్లన్న' అన్న సామెతను గుర్తుకు తెచ్చేలా రాష్ట్రంలోని చంద్రబాబు నేతృత్వంలోని 'కూటమి' ప్రభుత్వం విశాఖ రుషికొండపై 16 నెలల తర్వాత తాజా నిర్ణయాన్ని ప్రకటించింది. ఒక్కొక్కటిగా రాష్ట్రంలోని ప్రజా ఆస్తులు, భూములను, ప్రభుత్వ వైద్యశాలలను పిపిపి పేరుతో ప్రైవేట్ వ్యక్తుల చేతుల్లో పెడుతున్న ప్రభుత్వం 'రుషికొండ'పైగల గత ప్రభుత్వ హయాంలో నిర్మాణమైన 7 భవనాలు సహా అక్కడే ఖాళీగా ఉన్న 9 ఎకరాలపైనా ప్రైవేట్ ఆపరేటర్లకు ఆహ్వానం పలికింది. ఇఒఐ (ఎక్స్‌ప్రెషన్ ఆఫ్ ఇంటరెస్ట్) పేరుతో ఈ నెల 17న విజయవాడలోని ఆటోనగర్ ఎపి టూరిజం అథారిటీ (ఎపిటిఎ) కార్యాలయంలో అభిప్రాయ సేకరణకు సిద్ధమైంది.

ఒకే దెబ్బకు రెండు పిట్టలు

రుషికొండపై పరిశీలనకు గతంలో వేర్వేరుగా ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ విచ్చేశారు. వీరు వెళ్తూ వెళ్తూ 'ప్రజాభిప్రాయం సేకరించాక నిర్ణయం తీసుకుంటాం' అని అప్పట్లో చెప్పారు. అంతేగాక ఈ నిర్మాణాలు దేనికీ ఉపయోగపడవంటూ 2024లో అధికారంలోకి వచ్చిన నుంచీ 'కూటమి' పార్టీలు ప్రచారం చేస్తూనే వచ్చాయి. వీటిని సైన్స్ మ్యూజియానికి కేటాయిస్తే భావితరాల విజ్ఞానానికి ఎంతగానో తోడ్పడగలవని ప్రజా సంఘాలు చెబుతున్నా ప్రభుత్వం చెవికెక్కలేదు. ఈ భవనాల నిర్వహణ పర్యాటక శాఖకు ఆర్థిక ఇబ్బందికరంగా మారిందని ప్రభుత్వం ప్రచారం చేస్తోంది. ఒకే దెబ్బకు రెండు పిట్టలన్నట్టుగా చంద్రబాబు సర్కారు పిపిపి విధానానికి అక్కడ భవన సముదాయాలకు, పక్కనే ఖాళీగా ఉన్న 9 ఎకరాలకు 'టెండర్' వేసేందుకు సిద్ధమైంది.

ప్రభుత్వం పబ్లిక్ నోటీస్ జారీ

ఈ నెల 12 నుంచి 17వ తేదీ (విజయవాడ ఇఒఐ)లోపు ప్రజలు, నిపుణులు ఎవరైనా సరే రుషికొండ భవనాలు, స్థలాలపై అభిప్రాయాలను ఇ-మెయిల్ ద్వారా ఆన్‌లైన్‌లో తెలపాలని ఈ నెల 12న రాష్ట్ర ప్రభుత్వం పబ్లిక్ నోటీసు జారీచేసింది. విశాఖను పరిపాలన రాజధానిగా వైసిపి ప్రభుత్వం ప్రకటించిన మిగతా 2లో..

ఖరీఫ్‌లో ధాన్యం సేకరణ లక్ష్యం

13.84 లక్షల మెట్రిక్ టన్నులు

◆ తూకంలో తప్పిదాలు జరిగితే ఉపేక్షించం
◆ పౌర సరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్

ప్రజాశక్తి - శ్రీకాకుళం ప్రతినిధి/విశాఖపట్నం

ఈ ఖరీఫ్ సీజన్‌లో ఉత్తరాంధ్రలోని ఆరు జిల్లాల పరిధిలో 13.84 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేయనున్నామని రాష్ట్ర పౌర సరఫరాలశాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ తెలిపారు. ధాన్యం సేకరణపై కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో ఉత్తరాంధ్రలోని ఆరు జిల్లాల అధికారులతో సోమవారం సమీక్షించారు. పంట ముందుగానే వస్తుందనే అంచనాల మేరకు కొనుగోలు కేంద్రాలను వారం రోజుల్లో తెరిచేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ధాన్యం కొనుగోలు ప్రక్రియ పారదర్శకంగా జరగాలని, గతంలో చోటుచేసుకున్న తప్పిదాలు పునరావృతమైతే ఉపేక్షించేది లేదని హెచ్చరించారు. ధాన్యం కొనుగోలులో రైతులకు నష్టం కలగకుండా చూడాలని, తూకంలో ఎటువంటి తప్పిదాలు చోటుచేసుకోకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. మిల్లర్లు తప్పులు చేస్తే కఠిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. రైస్‌మిల్లర్ల నుంచి ఈ ఏడాది ఈ-బ్యాంకు గ్యారంటీ రూపంలో 1:2 నిష్పత్తిలో బ్యాంకు గ్యారంటీలను తీసుకుంటామని తెలిపారు. అకాల వర్షాలతో రైతు తక్కువ ధరకే అమ్మాల్సిన పరిస్థితి లేకుండా కనీస మద్దతు ధర ఇస్తామన్నారు. రైతుల వద్ద నుంచి ధాన్యం

మాట్లాడుతున్న మంత్రి నాదెండ్ల మనోహర్

కొనుగోలు చేసిన 24 గంటల నుంచి 48 గంటల్లోనే ప్రభుత్వం రైతుల ఖాతాల్లో నగదు జమ చేస్తుందని వెల్లడించారు. ధాన్యం కొనుగోలుపై సిబ్బందికి శిక్షణ ఇవ్వాలని, ఎప్పటికప్పుడు టెలీకాన్ఫరెన్స్‌లు ఏర్పాటు చేయాలన్నారు. గోనె సంచులు, రవాణాపై దృష్టిసారించి జిపిఎస్ తప్పకుండా ఉండాలని సూచించారు. ఈనెల 16న రాష్ట్రస్థాయి కాన్ఫరెన్స్ నిర్వహించనున్నామని తెలిపారు.

పౌర సరఫరాల శాఖ కమిషనర్ సౌరభ్‌గౌర్ మాట్లాడుతూ రైతు సేవా కేంద్రాల్లో తప్పిదాలు జరగకుండా చూడాలని సూచించారు. ధాన్యం తరలించేందుకు ఒక్కో జిల్లాకు ఐదు వేల వాహనాలు ఏర్పాటు చేసుకోవాలన్నారు. రైతు సేవా కేంద్రాల వారీగా టార్పాలిన్లు సరఫరా మిగతా 2లో..

పిజిఆర్ఎస్‌కు వినతుల వెల్లువ

▶ వార్త 2లో..

వైద్య కళాశాలను ప్రభుత్వమే నిర్మించాలి

▶ వార్త 5లో..

కొలువుదీరిన కొత్త ఉపాధ్యాయులు

▶ వార్త 7లో..

పట్టుబడ్డ గంజాయి, నిందితులలో ఎస్‌పి తుహిన్ సిన్హా తదితరులు

275 కిలోల గంజాయి పట్టివేత

ప్రజాశక్తి - అనకాపల్లి

అక్రమంగా తరలుతున్న 275 కిలోల గంజాయిని అనకాపల్లి పోలీసులు పట్టుకుని, ముగ్గురిని అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించారు. కేసు వివరాలను ఎస్‌పి తుహిన్ సిన్హా సోమవారం తన కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో వెల్లడించారు. ఆయన కథనం మేరకు.. అల్లూరి జిల్లా ముంచంగిపుట్టు మండలం తర్లగూడ గ్రామానికి చెందిన వంతల దేవదాస్ ఒడిశా రాష్ట్రంలోని చిత్రకొండ ప్రాంతం నుంచి గంజాయి కొనుగోలు చేసి రాజస్థాన్ రాష్ట్రం జోద్‌పూర్‌కు చెందిన చంద్రభాన్ బిష్ణోయ్ ద్వారా ఆ రాష్ట్రానికి పంపిం చేందుకు ప్రణాళిక వేశాడు. ఈ క్రమంలో బిసోయి మోహన్ బాబు, బిసోయి విజయ్ కుమార్, వంతల వెంకట రావులను పైలట్లుగా పెట్టుకున్నాడు. 275 కిలోల గంజాయిని ఎనిమిది బ్యాగ్‌ల్లో ప్యాక్ చేసి వాహనంలో ఎక్కించి ముంచంగిపుట్టు, పాడేరు మీదుగా అనకాపల్లి జిల్లా చోడవరం వైపు తరలించసాగాడు. ఆదివారం ఈ సమాచారం చోడవరం సిఐ పి.అప్పలరాజు, ఎస్ఐలు బి.నాగకార్తీక్, బి.జోగారావుకు మిగతా 2లో..

జోరు వాన

విశాఖ, అనకాపల్లి జిల్లాల్లో సోమవారం జోరువాన కురిసింది. పలుచోట్ల ఉదయం నుంచి ముసురు వాతావరణం అలుముకుంది. వర్షంలోనే ప్రయాణాలు సాగాయి. చావులమధుం, ఓల్ట్ సిటీ తదితర లోతట్టు ప్రాంతాల్లోకి నీరు చేరింది. డ్రెయినేజీలు పొంగిపొర్లాయి.

అదాని సిమెంట్ ఫ్యాక్టరీ వద్దంటూ

జివిఎంసి కౌన్సిల్‌లో తీర్మానం చేయండి

ప్రజాశక్తి - విశాఖ కలెక్టరేట్ : జివిఎంసి పరిధి పెదగంట్యాడ వద్ద అదాని అంబుజా సిమెంట్ ఫ్యాక్టరీ ఏర్పాటును రద్దు చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరుతూ జివిఎంసి కౌన్సిల్‌లో తీర్మానం చేయాలని సిపిఎం జిల్లా కార్యదర్శి ఎం.జగ్గునాయుడు కోరారు. ఈ మేరకు ఆయన సోమవారం జివిఎంసి ప్రధాన కార్యాలయంలో వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ పెదగంట్యాడ వద్ద జనావాసాల మధ్య నాలుగు మిలియన్ల టన్నుల ఉత్పత్తి సామర్థ్యంతో అదాని అంబుజా సిమెంట్ గ్రైండింగ్, ప్యాకింగ్ ఫ్యాక్టరీ నిర్మాణానికి ఎపి కాలుష్య నియంత్రణ మండలి ద్వారా ప్రభుత్వం ప్రజాభిప్రాయ సేకరణకు పూనుకుందని, ఆ ఫ్యాక్టరీ వద్దే వద్దని, 10 లక్షల మంది ప్రజల ప్రాణాలు కాపాడాలని, గో బ్యాక్ అదాని సిమెంట్ అని వేలాదిమంది ప్రజలు ఆగ్రహంతో ఈ నెల 8న పబ్లిక్ హియరింగ్‌ను నిలువరించారని తెలిపారు. ప్రజలు తిరస్కరించినా 15 రోజుల తరువాత మరలా ప్రజాభిప్రాయ సేకరణ చేపడతామని ప్రభుత్వం ప్రకటించిండం దారుణమన్నారు. సిమెంట్ కంపెనీ వల్ల పెదగంట్యాడ, గంగవరం, గాజువాక, కూర్మన్నపాలెం, సింధియా, మల్కాపురం, శ్రీహరిపురం మొదలు గోపాలపట్నం, కంచరపాలెం వరకూ కాలుష్యం బారిన పడతాయన్నారు. భూగర్భ జలాలు, తాగునీరు, పర్యావరణం కలుషితమౌతాయని తెలిపారు. ఇప్పటికే అదాని గంగవరం పోర్టు కాలుష్యం వల్ల మిగతా 2లో..

వినతిపత్రం అందజేస్తున్న జగ్గునాయుడు తదితరులు

మొదటి పేజీ తరువాయి..

ప్రైవేటుకు రుషికొండ !

తర్వాత ముఖ్యమంత్రి వైఎస్.జగన్ తన క్యాంప్ ఆఫీస్ కోసమే వీటిని నిర్మించారన్నది కూటమి ప్రధాన ఆరోపణ. రూ.452 కోట్ల ప్రజాధనాన్ని ఖర్చుచేసి అత్యంత విలాసవంతంగా నిర్మించిన భవనాలపై నాడు ఎల్లెడలా విమర్శలు వచ్చాయి. అయితే అదే కొండను ఆనుకుని ఉన్న రాష్ట్ర పర్యాటకాభివృద్ధి సంస్థకు చెందిన 9 ఎకరాల భూమి వినియోగంపైనా ప్రజాభిప్రాయం సేకరించాలని కూటమి ప్రభుత్వం నిర్ణయించింది. ఈ మేరకు ఈ నెల 12 నుంచి వారంలోగా అభిప్రాయాలను పర్యాటకాభివృద్ధి సంస్థ ఈ - మెయిల్ రుషికొండ.పార్టనర్స్ ఎపిఎ టిడిసి.ఎపి. గవర్న మెంట్.ఇన్‌కు పంపాలని అధికారులు కోరారు. ఈ భవనాలతో పాటు 9 ఎకరాల భూమిని ఎలా వినియోగిస్తే బాగుంటుందో వారి అభిప్రాయాలనూ తీసుకోనున్నారు. ఇటు ప్రజలు, అటు వ్యాపారులు, నిపుణులు అందించే అభిప్రాయాలను క్రోడీకరించి మంత్రుల ఉప కమిటీకి అధికారులు నివేదించనున్నారు. రుషికొండపై 9.88 ఎకరాల్లో గత సర్కారు భారీ స్తంభాలు, ఇతర ఆకారాలతో నిర్మాణాలు చేసింది. చంద్రబాబు ప్రభుత్వానికి ఆ కొండపైగల మరో 9 ఎకరాలపైనా కళ్లు పడ్డాయి. దీని వినియోగంపైనా దృష్టిసారించడంతో కొండపై నిరుపయోగ భవనాలు, కొత్త భూ లావాదేవీలకూ బాబు తెరతీశారు. ఈ వ్యవహారంపై విశాఖలో తాజాగా చర్చ నడుస్తోంది.

275 కిలోల గంజాయి పట్టివేత

అందింది. వారు మాటు వేసి పట్టుకున్నారు. బిసోయి మోహన్ బాబు, బిసోయి విజయ్ కుమార్, వంతల వెంకటరావులను అరెస్టు చేశారు. గంజాయిని, కారును, రెండు పల్సర్ మోటార్ బైకులను, ఐదు సెల్ ఫోన్లను స్వాధీనం చేసుకున్నారు. ఈ కేసుకు సంబంధించి మరో ముగ్గురు నిందితులు వి.దేవదాస్, చంద్రభాన్ బిష్ణోయి, కొచ్చం సురేంద్ర పరారీలో ఉన్నారు. వారి కోసం పోలీసులు గాలిస్తున్నారు. స్వాధీనం చేసుకున్న గంజాయి విలువ సుమారు రూ.13 లక్షలా 75 వేలు ఉంటుందని పోలీసులు చెబుతున్నారు. మీడియా సమావేశంలో డిఎస్‌పి శ్రావణి పాల్గొన్నారు.

అదాని సిమెంట్ ఫ్యాక్టరీ వద్దంటూ జివిఎంసి కౌన్సిల్‌లో తీర్మానం చేయండి

ప్రజలు తీవ్ర అనారోగ్యాల బారిన పడుతున్నారని తెలిపారు. సిమెంట్ ఫ్యాక్టరీ వస్తే గాజువాక నివాసయోగ్యానికి పనికిరాకుండా పోతుందని తెలిపారు. అదాని సంస్థ కోసం 10 లక్షల మంది ప్రజల ప్రాణాలను ప్రభుత్వం ఫణంగా పెడుతోందన్నారు. దీనిని నిలువరించాలని, ఆ మేరకు జివిఎంసి కౌన్సిల్ తీర్మానాన్ని ఆమోదించాలని, అందుకోసం వెంటనే కౌన్సిల్ సమావేశం ఏర్పాటు చేయాలని విజ్ఞప్తి చేశారు. సిమెంట్ ఫ్యాక్టరీ నిర్మించతలపెట్టిన 20 ఎకరాల భూమి రాష్ట్ర ప్రభుత్వం గంగవరం పోర్టు నిర్మాణానికి ప్రభుత్వ ప్రైవేట్ భాగస్వామ్యం (పిపిపి) ప్రాతిపదికన 30 ఏళ్ల లీజుకు మాత్రమే ఇచ్చిందన్నారు. ఆ భూమిలో ఇతర కంపెనీలు నిర్మాణం చేయడం చట్ట వ్యతిరేకమని అన్నారు. జివిఎంసి పరిధి గాజువాక, విశాఖ పశ్చిమ అసెంబ్లీ నియోజకవర్గాల పరిధిలోని ప్రజల ఆరోగ్యాన్ని కాపాడాల్సిన బాధ్యత జివిఎంసి ప్రజాప్రతినిధులపై ఉందన్నారు. కనుక ఎటువంటి జాప్యమూ లేకుండా తక్షణమే జివిఎంసి కౌన్సిల్‌ను సమావేశపర్చి, ఫ్యాక్టరీకి వ్యతిరేకంగా తీర్మానం చేయాలని జగ్గునాయుడు కోరారు. ఆయన వెంట సిపిఎం మల్కాపురం జోన్ కార్యదర్శి పి.పైడిరాజు, గాజువాక జోన్ కార్యదర్శి ఎం.రాంబాబు ఉన్నారు.

ఖరీఫ్‌లో ధాన్యం సేకరణ లక్ష్యం 13.84 లక్షల మెట్రిక్ టన్నులు

చేయనున్నట్లు చెప్పారు. అవసరాన్ని అంచనా వేసుకుని గోనెసంచులు సిద్ధంగా ఉంచుకోవాలని ఆదేశించారు. డేటా ఎంట్రీ ఆపరేటర్లపై అప్రమత్తంగా ఉండాలని ఆదేశించారు. పౌర సరఫరాల సంస్థ వైస్ చైర్మన్, మేనేజింగ్ డైరెక్టర్ మనజీర్ జిలానీ సమూన్ మాట్లాడుతూ గతేడాది చేసిన ధాన్యం సేకరణలో సమస్యలు పునరావృతం కారాదని, జిపిఎస్ పరికరాలు ఏర్పాటు చేసిన వాహనాల ద్వారా మాత్రమే తరలించాలని స్పష్టం చేశారు.

కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ మాట్లాడుతూ గతేడాది జిల్లాలో అకాల తుపాన్లు సంభవించినట్లు చెప్పారు. ఆ సమయంలో కొంతమేర రైతులు పంట నష్టపోయారని తెలిపారు. టార్పాలిన్లు పంపిణీ చేసినట్లు చెప్పారు. జాయింట్ కలెక్టర్ ఫర్మాన్ అహ్మద్‌ఖాన్ మాట్లాడుతూ డేటా ఎంట్రీ ఆపరేటర్లు, టెక్నికల్, తదితర సిబ్బందికి జీతభత్యాల కోసం మంత్రి దృష్టికి తీసుకురాగా, ఆయన సానుకూలంగా స్పందించారు. సమావేశంలో గత సీజన్ అనుభవాలు, ప్రస్తుత ఖరీఫ్ సీజన్ ధాన్యం సేకరణకు చేసిన ఏర్పాట్లు, ధాన్యం సేకరణపై సిబ్బందికి శిక్షణ వంటి అంశాలపై తమ అనుభవాలను జాయింట్ కలెక్టర్లు వివరించారు.

మిల్లర్లు, రైతుసంఘాలు పలు సమస్యలు ప్రస్తావన

ధాన్యం కొనుగోలు సమస్యలపై రైతుసంఘాలు, రైస్ మిల్లర్స్ అసోసియేషన్ నాయనకులు పౌర సరఫరాలశాఖ మంత్రి దృష్టికి తీసుకువెళ్లారు. ధాన్యం కొనుగోలు సందర్భంగా రైతులు ఏవిధంగా దోపిడీకి గురవుతున్నారో ఎపి రైతుసంఘం విజయనగరం జిల్లా కార్యదర్శి బి.రాంబాబు వివరించారు. రెవెన్యూ రికార్డుల్లో భూ విస్తీర్ణంలో ఉన్న తేడాల వల్ల రైతుల నుంచి ధాన్యం కొనుగోలు చేయకపోవడంతో, తక్కువ ధరకే రైతులకు అమ్ముకుంటున్నారని రైతుసంఘం శ్రీకాకుళం జిల్లా కార్యదర్శి కె.మోహనరావు వివరించారు. సమావేశంలో పాలకొండ ఎమ్మెల్యే నిమ్మక జయకృష్ణ, రాష్ట్ర పౌర సరఫరాల సంస్థ డైరెక్టర్ ఆర్.గోవిందరావు, జాయింట్ కలెక్టర్లు, పూజిత, ఎం.జాహ్నవి, కె.మయూర్ అశోక్, ఎస్.సేథు మాధవన్, సి.యశ్వంత్ కుమార్ రెడ్డి, అసిస్టెంట్ కలెక్టర్ పృథ్వీరాజ్ కుమార్, రైస్ మిల్లర్స్ అసోసియేషన్ ప్రతినిధులు ఎస్.మురళీకృష్ణ, తంగుడు నాగేశ్వరరావు, రైతు, కౌలు రైతు సంఘాల ప్రతినిధులు వెలమల రమణ, బి.వాసుదేవరావు, గిరివికాసం, ఆదివాసీ రైతు ప్రగతి ఎఫ్‌పిఒలు తదితరులు పాల్గొన్నారు.

పిజిఆర్ఎస్‌కు వినతుల వెల్లువ

ప్రజాశక్తి - విశాఖ కలెక్టరేట్ : పిజిఆర్ఎస్‌కు వచ్చిన అర్జీలపై పూర్తి స్థాయిలో విచారణ చేపట్టి, పరిష్కారం చేయాలని జిల్లా కలెక్టర్ ఎంఎన్.హరేంధిర ప్రసాద్ జిల్లా అధికారులను ఆదేశించారు. సోమవారం ఉదయం కలెక్టర్ కార్యాలయ సమావేశ మందిరంలో 'ప్రజా సమస్యల పరిష్కార వేదిక' కార్యక్రమం ఆయన అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా కలెక్టర్ జిల్లాలో వివిధ ప్రాంతాల నుండి విచ్చేసిన అర్జీదారుల సమస్యలను వింటూ, అర్జీలను స్వీకరిస్తూ, సంబంధిత అధికారులకు ఎండార్స్ చేసి శాశ్వత పరిష్కారానికి తగిన చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. జిల్లా రెవెన్యూ అధికారి భవానీ శంకర్, జివిఎంసి అడిషనల్ కమిషనర్ వర్మ కూడా వినతులు స్వీకరించారు. పిజిఆర్ఎస్‌కు ప్రజల నుంచి వివిధ సమస్యలపై మొత్తం 271 వినతులు అందాయి. వాటిలో రెవెన్యూ శాఖకు చెందినవి 82 ఉండగా, పోలీసు శాఖకు సంబంధించి 15, జివిఎంసికి సంబంధించి 86 ఉన్నాయి. అలాగే ఇతర విభాగాలకు సంబంధించి 88 వినతులు వచ్చాయి.

ఎంవిపి.కాలనీ : విఎంఆర్‌డిఎలో నిర్వహించిన ప్రజాదర్బార్‌కు వచ్చిన వినతులను చైర్మన్ ఎంవి.ప్రణవ్ గోపాల్ స్వీకరించారు. నిర్దేశించిన గడువులోగా ప్రజల సమస్యలను పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. అనధికార లేఅవుట్లలో ప్లాట్లు కొనుగోలు చేసిన మధ్యతరగతి ప్రజలకు వాటిని క్రమబద్ధీకరించుకొనే అవకాశాన్ని రాష్ట్ర ప్రభుత్వం కల్పించిందని తెలిపారు. సోమవారం నిర్వహించిన ప్రజా దర్బార్‌కి మొత్తం 6 వినతులు రాగా, వాటిలో ప్లానింగ్ - 3, ఎస్టేట్ - 2 , ఇంజినీరింగ్ విభాగం - 1 ఉన్నాయి. కార్యక్రమంలో జాయింట్ కమిషనర్ కె రమేశ్, ప్రధాన ఇంజినీర్ వినయ్ కుమార్, ఇతర విభాగ అధికారులు పాల్గొన్నారు.

బకాయి జీతాలపై ఆర్‌పిల నిరసన

ప్రజాశక్తి - విశాఖ కలెక్టరేట్ : జివిఎంసిలో పని చేస్తున్న ఆర్‌పిలకు మూడు నెలల బకాయి జీతాలను వెంటనే చెల్లించాలని కోరుతూ సోమవారం కలెక్టరేట్ ఎదుట జివిఎంసి మెప్మా ఆర్‌పి ఎంప్లాయీస్ యూనియన్ (సిఐటియు) ఆధ్వర్యంలో నిరసన తెలిపారు. ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదికలో కలెక్టర్‌కు వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా యూనియన్ గౌరవ అధ్యక్షురాలు పి.మణి మాట్లాడుతూ జివిఎంసిలో పనిచేస్తున్న సుమారు 1100 మంది ఆర్‌పిలకు గడిచిన మూడు నెలలుగా వేతనాలు చెల్లించలేదన్నారు. తక్షణం వేతనాలు చెల్లించే విధంగా కలెక్టర్ చర్యలు చేపట్టాలని కోరారు. పనిభారం విపరీతంగా ప్రభుత్వం పెంచుతున్న నేపథ్యంలో వేతనాలు ప్రతినెలా చెల్లించాలన్నారు. అలాగే పెరిగిన ధరలకు అనుగుణంగా వేతనాలు పెంచాలని కలెక్టర్‌కు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో యూనియన్ అధ్యక్ష, కార్యదర్శులు ఎస్.లక్ష్మి, సిహెచ్.ఝాన్సీ, కార్యనిర్వాహక అధ్యక్షురాలు వందన పాల్గొన్నారు.

అంబేద్కర్ విగ్రహ ధ్వంసకారులపై చర్యలు తీసుకోండి

ప్రజాశక్తి - విశాఖ కలెక్టరేట్ : పెందుర్తి మండలం చిన ముషిడివాడ అంబేద్కర్ నగర్ సమీపంలోని డాక్టర్ బిఆర్.అంబేద్కర్ విగ్రహాన్ని ధ్వంసం చేయడానికి ప్రయత్నించిన రెవెన్యూ సిబ్బందిపై చర్యలు తీసుకోవాలని ప్రజా దళిత మహిళా సంఘాల నేతలు డిమాండ్ చేశారు. సోమవారం కలెక్టర్ కార్యాలయం ఎదుట వారు నిరసన తెలిపారు. అనంతరం కలెక్టర్‌కు వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో పిఒడబ్ల్యు రాష్ట్ర అధ్యక్షురాలు ఎం.లక్ష్మి, దళిత విముక్తి రాష్ట్ర కన్వీనర్ సుర్ల వెంకటరమణ, తదితరులు పాల్గొన్నారు.

సిజెఐపై దాడి హేయం

ప్రజాశక్తి - విశాఖ కలెక్టరేట్ : సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి గవాయిపై జరిగిన దాడిని ఖండిస్తూ, 'దళితుల ఆత్మగౌరవం-రాజ్యాంగ రక్ష' పేరుతో సోమవారం ఎంఆర్‌పిఎస్ ఆధ్వర్యంలో కలెక్టరేట్ ఎదుట నల్లజెండాలతో నిరసన కార్యక్రమం నిర్వహించారు. సంఘం విశాఖపట్నం జిల్లా అధ్యక్షులు అంజూరి దీపక్ మాదిగ, ఎంఎస్‌పి అధ్యక్షులు కింతాడ రాజశేఖర్ మాదిగ, ఎంఎంఎస్ అధ్యక్షురాలు చేవ్వేటి మంగ మాదిగ పాల్గొన్నారు.

సహ చట్టాన్ని నిర్లక్ష్యం చేయొద్దు

ప్రజాశక్తి- విశాఖకలెక్టరేట్: సమాచార హక్కు చట్టాన్ని నిర్లక్ష్యం చేయవద్దని జిల్లా రెవెన్యూ అధికారి బిహెచ్ భవానిశంకర్ అన్నారు. సోమవారం కలెక్టరేట్ కార్యాలయంలో జిల్లా స్థాయి అధికారులు, అన్ని శాఖల మండలస్థాయి అధికారులందరికీ ఆన్‌లైన్ ద్వారా సమాచార హక్కుచట్టంపై వర్క్‌షాప్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సమాచార హక్కు చట్టం పై జిల్లాలో ఉన్న ప్రతి అధికారి, ముఖ్యంగా పౌరసమాచార అధికారులు, సహాయ పౌరసమాచార అధికారులు, మొదటి అప్పిల్లేట్ అధికారులు పూర్తి అవగాహనా కలిగి ఉండాలన్నారు.

ఎన్‌టిఆర్ వైద్యసేవలను పునరుద్ధరించండి

ప్రజాశక్తి - విశాఖ కలెక్టరేట్: రాష్ట్ర ప్రభుత్వం నెట్‌వర్క్ హాస్పిటల్స్‌కు బిల్లులు చెల్లించని కారణంగా, నిలిచిన ఎన్‌టిఆర్ వైద్యసేవలను వెంటనే కొనసాగించాలని సిపిఐ విశాఖ జిల్లా సహాయ కార్యదర్శి పాత్రపల్లి చంద్రశేఖర్ డిమాండ్ చేశారు. సోమవారం జివిఎంసి గాంధీ విగ్రహం వద్ద నిరసన తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, గత 7 నెలలుగా కూటమి ప్రభుత్వం ఎన్టీఆర్ భరోసా అమలు చేస్తున్న నెట్‌వర్క్ ప్రైవేట్ హాస్పిటల్స్‌కు చెల్లించవలసిన బకాయిలు చెల్లించలేదనే నెపంతో శుక్రవారం నుండి వైద్యసేవలు నిలిపివేశారని, దీంతో పేద, మధ్యతరగతి ప్రజలు ఇబ్బందులకు గురవుతున్నారన్నారు. విశాఖ జిల్లాలో 62 హాస్పిటల్స్ ఎన్టీఆర్ వైద్యసేవలు అందిస్తుండగా అందులో 27 హాస్పిటల్స్ బకాయిలు చెల్లించలేదని చెప్పి చేతులెత్తేసారని, తక్షణం బిల్లులు చెల్లించి, వైద్యసేవలు కొనసాగించాలని కోరారు.

మహారాజశ్రీ విశాఖపట్నం 2 అదనపు సివిల్ జడ్జి (సీనియర్ డివిజన్) వారి సముఖమునకు
E.A. 93/25 E.P. / 2025 O.S. 295/90

బిట్వీన్:
షేక్ అప్పాషాహిబ్ వగైరాలు
...DHRs / పిటీషనర్లు / వాదులు

అండ్:
సంపంగి జోగులు (Died)
...JDR / రెస్పాండెంట్లు

నోటీసు

పై నెంబరు E.A. 93/25లో వారసులు చేర్పు పిటిషనులో అందరి 6వ రెస్పాండెంటు అనగా కుమారి దమ్ము భావన, D/o. దమ్ము వెంకటరావు, డో.నెం. 55-5-4, పాత వెంకోజిపాలెం, విశాఖపట్నం.
అను ఆసామీ నోటీసులు యిందుల సూచించిన **తే: 23-10-25ది ఉదయం గం.10-30 ని॥లకు** పైన తెల్పిన కోర్టు ఎదుట ఖుద్దున గాని వకీలు ద్వారా గాని హాజరై వారి అభ్యంతరములు తెలియజేయుటకు వాయిదా అయివున్నది. అట్లు హాజరుకాని యెడల వారి పరోక్షమున సదరు ఇ.ఎ. పరిష్కరింపబడునని యిందుమూలంగా తెలియజేయడమైనది.

(బై ఆర్డర్)

పి.రామకృష్ణ
పిటిషనరు తరపు అడ్వకేట్
విశాఖపట్నం

విశాఖపట్నం
తే:11-10-25

మహారాజశ్రీ నర్సీపట్నం సివిల్ జడ్జి (సీనియర్ డివిజన్) వారి కోర్టులో
E.P. 11/2021 O.S.249/2014

వాది : గవిరెడ్డి రాజు
ప్రతివాదులు: అనిమిరెడ్డి రమాదేవి

వేలం ప్రకటన

పై నెంబరు అమలు బాకీ వగైరాలను రాబట్టి నిమిత్తం J.Dr. తాలూక ఈ దిగువ షెడ్యులు స్థిరాస్తిని వేలం కోరి D.Hr. అమలు దాఖలు చేయగా శ్రీ కోర్టు వారు వేలం నిమిత్తం తే.27.10.2025న వాయిదా వేయించి ఉన్నారు. కావున ఆసక్తి వున్నవారు సదరు వేలంలో పాల్గొని పాడుకొన దలచిన వారు తే.27.10.2025న ఉదయం 10 గంటల 30 నిముషములకు పై కోర్టులో హాజరయి వేలం పాడుకొనవలెను.

వేలం తేది : తే.27.10.2025

షెడ్యూలు:

విశాఖపట్నం జిల్లా నర్సీపట్నం సబ్ డివిజన్ నర్సీపట్నం మునిసిపాలిటి, బలిఘట్టం గ్రామం తాలూక ఖాళీ స్థలం సర్వే నెం. 37, Dr.No. 1-1-184, ward నెంబరు 1, బ్లాక్ నెంబరు 1, లో డాల్ఫిన్ డైరీ ఏరియాలో గల 111 చదరపు గజాల స్థలం తాలూకు

హద్దులు:
తూర్పు : అనిమిరెడ్డి వెంకట సత్యనారాయణ స్థలం.
దక్షిణం : కాళ్ళ అప్పలనరసమ్మ స్థలం
పడమర : పచ్చిగోళ్ళ వెంకట నారాయణమ్మ స్థలం
ఉత్తరం : భీమిరెడ్డి సత్యవతి తాలూక స్థలం
D.Hr. విలువ : రూ.12,00,000-00
మార్కెట్ విలువ : రూ.7,77,000-00
అమిన్ విలువ : రూ.50,000-00 by the year 2014.

మెట్ట ప్రభాకర్
న్యాయవాది, నర్సీపట్నం.
ఫోన్ : 8179154586
7989015974.

నర్సీపట్నం
13.10.2025

బహిరంగ ప్రకటన

భారత ప్రభుత్వ గెజిట్ (ఏప్రిల్ 6, 2022 క్లాజు 1.3.1), ఆసుపత్రి నిబంధనల ప్రకారం. కిమ్స్ ఐకాన్ హాస్పిటల్, షీలా నగర్, విశాఖపట్నం. వారు 2018 సంవత్సరం వరకు గల పేషెంట్ మెడికల్ రికార్డ్స్ తీసి వేయనున్నారు. ఎవరైన పేషెంట్లు లేదా వారి కుటుంబ సభ్యులు తమ మెడికల్ రికార్డ్స్ అన్ని కావలసి ఉంటే, ఈ ప్రకటన వెలువడిన 7 రోజుల లోపు ఆసుపత్రి మెడికల్ సూపరిండెంట్ వారిని సంప్రదించగలరు.

కిమ్స్ ఐకాన్ హాస్పిటల్
షీలా నగర్, విశాఖపట్నం,
కాల్ : 0891-3536379

IN THE HONOURABLE COURT OF THE 2nd ADDITIONAL DISTRICT JUDGE, CUM MOTOR ACCIDENTS CLAIMS TRIBUNAL, AT SRIKAKULAM
M.V.O.P. No 191/2025

Between:
1. Nuka Parvathi
2. Nuka Eswara Rao
3. Nuka Sobha ......Petitioners
And:-
Korlam Chinnababu and anothers ......Respondents

To,
Respondent No-2
Boddeti Srinivasa Rao, S/o. Appala Naidu, aged about years, R/o. Door No. 6-13-8, L.B.S. Nagar, Drivers Colony, Gajuwaka, Visakhapatnam District - 530026, Owner of the LORRY (Heavy Goods Vehicle-HMV) TATA Motors Ltd., Vide Regd No. AP-35-V-8777.

NOTICE

Please take notice that the above matter stands posted on **23-10-2025** for your appearance before the court, therefore you are hereby directed to appear before the Honorable court on **23-10-2025 at 10.30 A.M.** either in person or through an Advocate, failing which the matter will be decided in your absence.

KRISHNA RAO CHELLUURE
(@ KRISHNA MOHAN)
ADVOCATE,
SRIKAKULAM, CELL: 994973123.

IN THE HONOURABLE COURT OF THE 2nd ADDITIONAL DISTRICT JUDGE, CUM MOTOR ACCIDENTS CLAIMS TRIBUNAL, AT SRIKAKULAM
M.V.O.P. No 38/2025

Between:
Merugu Rani and 2 othes .....Petitioners
And:-
Korlam Chinnababu and anothers .....Respondents

To,
Respondent No-2
Boddeti Srinivasa Rao, S/o. Appala Naidu, aged about years, R/o. Door No. 6-13-8, L.B.S. Nagar, Drivers Colony, Gajuwaka, Visakhapatnam District - 530026, Owner of the LORRY (Heavy Goods Vehicle-HMV) TATA Motors Ltd., Vide Regd No. AP-35-V-8777.

NOTICE

Please take notice that the above matter stands posted on **23-10-2025** for your appearance before the court, therefore you are hereby directed to appear before the Honorable court on **23-10-2025 at 10.30 A.M.** either in person or through an Advocate, failing which the matter will be decided in your absence.

KRISHNA RAO CHELLUURE
(@ KRISHNA MOHAN)
ADVOCATE,
SRIKAKULAM, CELL: 994973123.

సాగు భూములు లాక్కుంటే సమైక్య ఉద్యమం

ప్రజాశక్తి-భీమునిపట్నం : ఏళ్ల తరబడి తమ సాగులో ఉన్న పంట భూములను బలవంతంగా లాక్కుంటే సమైక్య ఉద్యమానికి సిద్ధమౌతామని కూటమి ప్రభుత్వాన్ని ఆనందపురం మండలం తర్లువాడ గ్రామ దళిత రైతులు హెచ్చరించారు. ఈ మేరకు ఆర్‌డిఒ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. ఈ ధర్నాకు సిపిఎం భీమిలి జోన్ కమిటీ మద్దతు తెలిపింది. ఈ సందర్భంగా సిపిఎం జోన్ కార్యదర్శి ఆర్.ఎస్.ఎన్.మూర్తి మాట్లాడుతూ, తాతముత్తాతల నుంచి సాగు చేస్తున్న దళిత రైతుల భూములను గూగుల్ డేటా సెంటర్ ఏర్పాటుకు సేకరించడాన్ని ఆయన తప్పు పట్టారు. 1971లో ప్రధాని ఇందిరాగాంధీ కాలంలో తర్లువాడ గ్రామంలో 49 మంది దళిత రైతుకు భూములు కేటాయించగా, వాటిలో జీడి మామిడి, సపోటా, నిమ్మ తదితర పంటలు సాగు చేసుకుంటూ ఆయా కుటుంబాలు జీవిస్తున్నాయని వివరించారు. రైతుల అనుమతి లేకుండా భూములను బలవంతంగా సేకరించడం చట్ట విరుద్ధమంటూ గతంలో హై కోర్టు తీర్పు ఇచ్చిందన్నారు. ఈ విషయాన్ని గమనంలో ఉంచుకోవాలని ప్రభుత్వానికి సూచించారు. గూగుల్ డేటా సెంటర్ వస్తే ఈ ప్రాంతంలో పర్యావరణానికి తీవ్ర ముప్పు వాటిల్లుతుందన్నారు. భూగర్భజలాలు కలుషితం అవుతాయన్నారు. పేద దళిత రైతుల భూములను బలవంతంగా సేకరిస్తే ఊరుకోబోమని హెచ్చరించారు. అనంతరం ఆర్‌డిఒ. సంగీత్ మాధుర్‌కు వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ జోన్ సహాయ కార్యదర్శి ఎస్.అప్పలనాయుడు, సిఐటియు నాయకులు నీలాపు రాము, దళిత రైతులు పాల్గొన్నారు.

ఆర్‌డిఒ కార్యాలయం వద్ద దళిత రైతుల ధర్నా

భీమిలి ఆర్‌డిఒ కార్యాలయం ఎదుట ధర్నా చేస్తున్న దళిత రైతులు

నేరాలు ఘోరాలు

వ్యక్తి ఆత్మహత్య

ప్రజాశక్తి -తగరపువలస : జివిఎంసి ఒకటో వార్డు బాలాజీనగర్‌కు చెందిన పీసా త్రిమూర్తులు (37) ఇంట్లో ఫ్యాన్‌కు డోర్ కర్టెన్‌తో ఉరేసుకుని సోమవారం మధ్యాహ్నం ఆత్మ హత్య చేసుకున్నాడు. పోలీసుల కథనం ప్రకారం.. నిర్మాణ రంగంలో రోజు కూలీగా పని చేస్తున్న త్రిమూర్తులు గత ఐదేళ్లుగా థైరాయిడ్, శ్వాస, కోశ వ్యాధితో బాధపడుతున్నాడు. ఆరోగ్యం సహకరించక పోవడంతో పనికి వెళ్లడం లేదు. ఆర్థిక సమస్యలు ఎక్కువయ్యాయి. మందులు కూడా వాడడం మానేశాడు. ఈ క్రమంలో ఇంట్లో హాల్‌లో ఫ్యాన్‌కు డోర్ కర్టెన్‌తో ఉరేసుకుని ఆత్మ హత్య చేసుకున్నాడు. సరోజినితో అతనికి వివాహమై సుమారు 16 ఏళ్ల అయింది. వీరికి 14 ఏళ్ల కుమార్తె, 12 ఏళ్ల కుమారుడు ఉన్నారు. పిల్లలు స్కూల్‌కు వెళ్లారు. మృతుని భార్య ఆనందపురంలోని మిఠాయి దుకాణంలో పని చేస్తోంది. ఆమె మధ్యాహ్నం భోజనానికి ఇంటికి వచ్చేసరికి భర్త ఇంట్లోని ఫ్యాన్‌కు ఉరేసుకుని ఉన్నాడు. ఆమె వెంటనే పోలీసులకు సమాచారం ఇచ్చారు. ఇరుగు పొరుగు వారి సాయంతో అతన్ని భీమిలి ప్రభుత్వాసుపత్రికి తీసుకెళ్లారు. అప్పటికే అతను మృతి చెందినట్లు వైద్యులు తెలిపారు. భార్య ఫిర్యాదు మేరకు హెడ్ కానిస్టేబుల్ ఎ.అప్పలరాజు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

వృద్ధుడు అదృశ్యం

ప్రజాశక్తి -భీమునిపట్నం : స్థానిక కోట వీధికి చెందిన దాసరి శ్రీనివాస్ (62) ఈ నెల 12వ తేదీ నుంచి కనబడుట లేదని అతని భార్య స్థానిక పోలీసులకు సోమవారం ఫిర్యాదు చేశారు. హెడ్ కానిస్టేబుల్ బి.ప్రసాదరావు కథనం ప్రకారం.. దాసరి శ్రీనివాస్ గత కొంత కాలంగా మతి స్థిమితం సరిగా లేక బాధపడుతున్నారు. ఈ నేపథ్యంలో 12వ తేదీ రాత్రి 7 గంటలకు ఇంటి వద్ద నుంచి బయటకు వెళ్లి తిరిగి రాలేదు. చుట్టు పక్కల ఉన్న స్నేహితులు, బంధువుల ఇళ్లల్లో వెతికినా ఆచూకీ లభ్యం కాలేదు. దీంతో భార్య పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

ఘనంగా ఆర్థరైటిస్ దినోత్సవం

ప్రజాశక్తి-మధురవాడ : గీతం ఆసుపత్రి (జిమ్సర్) ఆధ్వర్యంలో కీళ్లనొప్పులపై ప్రజలలో అవగాహన కల్పించడానికి ప్రపంచ ఆర్థరైటిస్ దినోత్సవాన్ని సోమవారం నిర్వహించారు. స్థానిక పెదజాలరి పేటలోని సామాజిక వైద్య కేంద్రంతో పాటు గీతం ఆసుపత్రి ఆవరణంలో ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో గీతం ఆసుపత్రి ఆర్థోపెడిక్ విభాగాధిపతి డాక్టర్ శ్యామ్‌ప్రసాద్ మాట్లాడుతూ, దేశంలో 62.35 మిలియన్ల జనాభా రకరకాల కీళ్ల వ్యాధులతో బాధపడుతున్నారని, ముఖ్యంగా 45 సంవత్సరాల పైబడిన వారిలో ఈ సమస్య అధికంగా ఉంటుందని తెలిపారు. ఆర్థరైటిస్ ఎముకలు, వాటి కణజాలాలకు సంబంధించిన సమస్య అని, ప్రజలకు వీటిపై సరైన అవగాహన లేక పోవడం వల్ల వ్యాధి తీవ్రత పెరిగిన తరువాత మాత్రమే వైద్యులను సంప్రదిస్తున్నారని పేర్కొన్నారు. పోషకాహార లోపాలు, ఊబకాయం, కీళ్లమీద బరువు పడటం, ఒత్తిడి, నిద్రలేమి వంటి వివిధ కారణాల వల్ల కీళ్ళ సమస్యలు ఎదురవుతాయని తెలిపారు. జిమ్సర్ ఆసుపత్రి ద్వారా కీళ్ల వ్యాధుల చికిత్స, కీళ్ల మార్పిడి శస్త్ర చికిత్సలకు నవజీవన్ పథకాన్ని అమలు చేస్తున్నట్లు వెల్లడించారు. కాగా ఉచిత వైద్య శిబిరానికి 120 మందికి పైగా రోగులు హాజరయ్యారు. కార్యక్రమంలో డాక్టర్ టి.రాజశేఖర్, డాక్టర్ సతీష్‌కుమార్, జిమ్సర్ ఆపరేషన్స్ హెడ్ డాక్టర్ బి.కార్తిక్, సీనియర్ వైద్యులు, వైద్య విద్యార్థులు పాల్గొన్నారు.

విద్యార్థులు ఉన్నత లక్ష్యంతో సాగాలి : ముత్తంశెట్టి

ఫ్రెషర్స్ డే వేడుకలను ప్రారంభిస్తున్న ముత్తంశెట్టి శ్రీనివాసరావు

ప్రజాశక్తి -తగరపువలస : స్థానిక అవంతి ఇంజినీరింగ్ కళాశాలలో ఫ్రెషర్స్ డే వేడుకలు సోమవారం ఘనంగా జరిగాయి. వేడుకలను అవంతి విద్యాసంస్థల ఛైర్మన్ ముత్తంశెట్టి శ్రీనివాసరావు ప్రారంభించి మాట్లాడుతూ, కృషి పట్టుదల ఉంటే ఉన్నత శిఖరాలను అందుకోగలమన్నారు. ప్రతి విద్యార్థి ఒక లక్ష్యం ఏర్పాటు చేసుకొని భవిష్యత్తును నిర్మించుకోవాలని సూచించారు. తోటి విద్యార్థులతో మంచి స్నేహబంధం ఏర్పాటు చేసుకోవాలని చెప్పారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన నగర పోలీస్ కమిషనర్ శంఖబ్రత బాగ్చీ మాట్లాడుతూ, విద్యార్థి దశలో మంచి ఆలోచనలు కలిగి ఉజ్వల భవిష్యత్తును ఏర్పాటు చేసుకోవాలని, చెడు వ్యసనాలకు ర్యాగింగ్, డ్రగ్స్, డ్రంక్ అండ్ డ్రైవ్, స్పీడ్ బైక్ రైడింగ్‌కు దూరంగా ఉండాలని సూచించారు. ఇన్ఫోసిస్ మేనేజర్ కొంచాడా కిషోర్ మాట్లాడుతూ, జీవితంలో అంచెలంచెలుగా కష్టపడుతూ పైకి ఎదగాలని, సక్సెస్ అనేది నిరంతర ప్రక్రియగా ఉండాలని విద్యార్థులకు సూచించారు. బ్రహ్మకుమారి సిస్టర్ సింధు మాట్లాడుతూ, చదువుతోపాటు సంస్కారం, మంచి ఆలోచనలు కలిగి ఉండాలన్నారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. వివిధ రంగాల్లో ప్రతిభావంతులైన విద్యార్థులను ప్రశంసించి, బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో అవంతి విద్యా సంస్థల జనరల్ సెక్రటరీ ముత్తంశెట్టి ప్రియాంక, ప్రిన్సిపల్ బి.మురళీకృష్ణ, అధ్యాపకులు బోధనేతర సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

కొవ్వాడ భూముల్లో రీ సర్వే చేయాలి

ప్రజాశక్తి -పద్మనాభం : మండలంలోని కొవ్వాడ ల్యాండ్ పోలింగ్ భూముల్లో రీ సర్వే చేయాలని కోరుతూ కొవ్వాడ గ్రామానికి చెందిన కొంతమంది దళిత మహిళలు జిల్లా కలెక్టర్‌కు సోమవారం ఫిర్యాదు చేశారు. ఈ ఫిర్యాదులో సర్వేనెంబర్ 237లో 350 ఎకరాలు భూమి ఉండగా ప్రభుత్వం సర్వే చేసినప్పుడు 230 ఎకరాలు ఉన్నట్లు 150 ఎకరాల్లో 253 మంది సాగులో ఉన్నట్లు గుర్తించారని, ఇంకా 137 ఎకరాల్లో 2002 మంది ఆక్రమణదారులుగా గుర్తించినట్లు జాబితాలో వెల్లడించారని తెలిపారు. 1973, 1993లో దళితులకు, బలహీనవర్గాల వారికి అప్పటి ప్రభుత్వం పంపిణీ చేసిందని ఫిర్యాదులో పేర్కొన్నారు. అప్పటి పేర్లను తారుమారు చేసి ఇప్పుడు అధికారంలో ఉన్న కొంతమంది నాయకులకు అధికారులు వత్తాసు పలుకుతున్నారని ఆరోపించారు. ఇటీవల కొవ్వాడ, కాటికాపల్లి సచివాలయాల్లో సాగులో ఉన్న రైతుల జాబితాను స్థానిక రెవెన్యూ అధికారులు ప్రదర్శించారని, ఈ భూములు 50 సంవత్సరాల నుండి తమ అనుభవంలోనే ఉన్నా పేర్లు మాత్రం జాబితాలో లేవని వివరించారు. రీసర్వే చేసి తమకు న్యాయం చేయాలని కోరారు.

విజ్ఞాన విహార్‌లో వికసిత భారత్ బిల్డ్‌థాన్

ప్రజాశక్తి - ఆనందపురం : 'వికసిత భారత్ బిల్డ్‌థాన్' కార్యక్రమంలో విజ్ఞాన విహార్ అటల్ టింకరింగ్ ల్యాబ్ విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ బిల్డ్‌థాన్‌లో గుడిలోవ విజ్ఞాన విహార్ అటల్ టింకరింగ్ ల్యాబ్ నుండి 100 మంది విద్యార్థులు పాల్గొని తమ ప్రతిభను ప్రదర్శించారు. అంతర్జాల వేదికపై జరిగిన ఈ కార్యశాలలో విద్యార్థులు కేంద్ర ప్రభుత్వం సూచించిన ఆత్మనిర్భర్ భారత్, స్వదేశీ, లోకల్ ఫర్ వోకల్, సమృద్ధ భారత్ వంటి థీమ్స్‌పై ఆధారపడి 15 ప్రదర్శనలు రూపొందించారు. విద్యార్థులు స్వదేశీ పరిజ్ఞానంతో సాంకేతికతలో భారత్‌ను ప్రపంచంలో అగ్రస్థానానికి తీసుకెళ్లే దిశగా ఆలోచనలు ప్రతిపాదించారు. ఈ కార్యక్రమాన్ని శ్రీ సరస్వతి విద్యావిహార్, విజ్ఞాన విహార్ సంయుక్తంగా నిర్వహించాయి.

జెఎన్‌టియు విసికి అభినందనలు

ప్రజాశక్తి-మాధవధార : విజయనగరం జిల్లాలోని జెఎన్‌టియు యూనివర్సిటీ నూతన విసిగా నియమితులైన ప్రొఫెసర్ వివి సుబ్బారావును ఆంధ్రప్రదేశ్ రజక అభివృద్ధి సంస్థ ఛైర్మన్, రైల్వే కార్మిక నాయకులు పొన్నాడ మోహనరావు ఆధ్వర్యంలో రజకులు మర్యాదపూర్వకంగా కలుసుకొని సత్కరించి అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పి.చెల్లారావు, జంప చిన్న, కోదండ సత్యనారాయణ, గురజాపు సత్యారావు, ఎం.పైడిరాజు, కొల్లేటి శ్రీను, పాతపట్నం రామ్మోహన్ పాల్గొన్నారు.

IN THE HON'BLE COURT OF THE XIII ADDL.DISTRICT JUDGE AT GAJUWAKA.

I.A 971/2017 M.O.P. 225/2014.

Between:
Sri Anne Sudha Srinivas. ... Petitioner/R1.
And:
Smt. Bokka Adilakshmi & others. ...Respondents / Petitioners & R2 to R4.
To
R5. Sri Petla Srinivasa Rao, S/o. late Babji, residing at Juvvularajupalem Village, Near Aaddu Road, Yelamanchili, Visakhapatnam, Driver of RTC Bus bearing No.AP35 U 6899.

The Petitioner filed the above I.A in MVO.P against the Respondents for to condone the delay and the matter is posted to 16-10-2025 for the appearance of Respondent-5.

Please take notice that the above I.A in O.P stands posted to 16-10-2025 to your appearance before the Hon'ble Court at 10.30 A.M. on above date in-person or through duly instructed Advocate in the above I.A in MVO.P, failing which the said I.A in MVO.P will be heard and determined ex-parte.

By order of the Hon'ble Court.
M.PATTABHI RAMARAO, L. MADHAVI, K.SUBBALAKSHMI
Advocates for the Petitioner.
Gajuwaka 12.10.2025. Gajuwaka, Visakhapatnam-26.

IN THE HON'BLE COURT OF THE XIII ADDL.DISTRICT JUDGE AT GAJUWAKA.

I.A 972/2017 M.O.P. 225/2014.

Between:
Sri Anne Sudha Srinivas. ...Petitioner/R1.
And:
Smt. Bokka Adilakshmi & others. ...Respondents/Petitioners & R2 to R4.
To
R5. Sri Petla Srinivasa Rao, S/o. late Babji, residing at Juvvularajupalem Village, Near Aaddu Road, Yelamanchili, Visakhapatnam, Driver of RTC Bus bearing No.AP35 U 6899.

The Petitioner/R-1 filed the above I.A in MVO.P against the Respondents to permit the petitioner to prosecute the above case and the matter is posted to 16-10-2025 for the appearance of Respondent-5.

Please take notice that the above I.A in MVO.P stands posted to 16-10-2025 to your appearance before the Hon'ble Court at 10.30 A.M. on same date in-person or through duly instructed Advocate in the above MVO.P, failing which the said MVO.P will be heard and determined ex-parte.

By order of the Hon'ble Court.
M.PATTABHI RAMARAO, L. MADHAVI, K.SUBBALAKSHMI
Advocates for the Petitioner.
Gajuwaka 12.10.2025. Gajuwaka, Visakhapatnam-26.

IN THE HON'BLE COURT OF THE XIII ADDL.DISTRICT JUDGE AT GAJUWAKA.

I.A 973/2017 M.O.P. 225/2014.

Between:
Sri Anne Sudha Srinivas. ...Petitioner/R1.
And:
Smt. Bokka Adilakshmi & others. ... Respondents/Petitioners & R2 to R4.
To
R5. Sri Petla Srinivasa Rao, S/o. late Babji, residing at Juvvularajupalem Village, Near Aaddu Road, Yelamanchili, Visakhapatnam, Driver of RTC Bus bearing No.AP35 U 6899.

The Petitioner/R1 filed the above I.A in MVO.P against the Respondents to set aside an exparte decree and the matter is posted to 16-10-2025 for the appearance of Respondent-5.

Please take notice that the above I.A in MVO.P stands posted to 16-10-2025 to your appearance before the Hon'ble Court at 10.30 A.M. on same date in-person or through duly instructed Advocate in the above MVO.P, failing which the said MVO.P will be heard and determined ex-parte.

By order of the Hon'ble Court.
M.PATTABHI RAMARAO, L. MADHAVI, K.SUBBALAKSHMI
Advocates for the Petitioner.
Gajuwaka 12.10.2025. Gajuwaka, Visakhapatnam-26.

IN THE HONOURBLE COURT OF THE JUNIOR CIVIL JUDGE, NARASANNAPETA
O. S. NO: 101/2022,

Between:-
Canara Bank, Narasannapeta, Represented by its branch Manager, Narasannapeta town, Narasannapeta post & mandal, Srikakulam district ....Plaintiff
And:-
1. Korni Suryakumary,
2. Chigirivalasa Rajarao (Died)
3. Korni Mohini .....Defendants

NOTICE

3. Korni Mohini, D/o late Chigirivalsa Rajarao, W/o Korni Kameswararao, aged 18 years, R/o Kancharapalem Visakhapatnam-530008, Phone No. 9666034979.

Defendant No. 3

Where as plaintiff bank has instituted the above suit/ application filed against defendants 1 & 2 subsequent death of Chigirivalasa Rajarao you are added as Defendant No. 3 for recovery of your loan amount. You are hereby summoned to appear in this court in person or by a pleader duly instructed, and able to answer all questions relating to the suit, or who shall be accompanied by some person able to answer all such questions on the 27th day of October, 2025 at 10-30 a.m., failing which the suit/application will be disposed of ex-party.

IPPILI TATA
ADVOCATE FOR PLAINTIFF, NARASANNAPETA.

బహిరంగ ప్రకటన

ఇందుమూలంగా యావన్మందికీ తెలియజేయునది ఏమనగా, నాక్లయింట్ వీర శ్రీను, న్యాయవాది, పంజాబ్ హోటల్ జంక్షన్, మర్రిపాలెం, విశాఖ పట్నం గారిచ్చిన భోగట్టాపై

ఈక్రింది షెడ్యూలు ఆస్థి విశాఖపట్నం జిల్లా, కరాస గ్రామం, డోర్ నెం. 58-11-40/1, సర్వే నెం. 120/1 కలిగిన ఫ్లాటు నెం. FF-1, ఫస్ట్ ఫ్లోర్ కా॥లు ఆశి జగదీష్ రెడ్డి, S/o. కన్నయ్యరెడ్డి గారి వద్ద నుండి నాక్లయింట్ కొనుగోలు చేయ నిశ్చ యించుకొని సదరు ఆస్థి రిజిష్టర్డ్ క్రయము పొందు టకు సంసిద్ధులైయున్నారు.

కావున ఈక్రింది షెడ్యూలు ఆస్థిపై ఇతరులు ఎవరికైనా ఎట్టి అభ్యంతరములు, ఆక్షేపణలు, హక్కులు వగైరాలు ఉన్నయెడల ఈప్రకటన వెలు వడిన తేది లగాయితు పదిహేను (15) రోజుల లోపు ఈక్రింది అడ్రస్‌కు లిఖితపూర్వకముగా, తగు సాక్ష్యాధారములతో తెలియపర్చవలెను. లేని యెడల షెడ్యూలు ఆస్థి నిర్వివాదపు ఆస్తి అనియు నాక్లయింట్ భావించి రిజిష్టర్డ్ క్రయం పొందు దురు. ఆ తదుపరి వచ్చు అభ్యంతరములు, ఆక్షేప ణలు నా క్లయింట్ హక్కులను ఏవిధంగాను బంధింపజాలవు.

షెడ్యూలు ఆస్తి: విశాఖపట్నం జిల్లా, ద్వారకానగర్, సబ్ రిజిష్టర్ యిలాకా, గ్రేటర్ విశాఖపట్నం నగర పాలకసంస్థ ఏరియాలో చేరిన మర్రిపాలెం గ్రామం తాలుకు సర్వే నెం. 120/1 రులో చేరిన కరాసా ఏరియాలో గల డోర్ నెం.58-11-40/1, ఫ్లాట్ నెం. F-1, ఫస్ట్‌ఫ్లోర్ (రోడ్ సైడ్) 350 Sft, (14sq. yds undivided) కలిగిన ఫ్లాటునకు హద్దులు: **తూర్పు:** ఓపెన్ స్పేస్, **దక్షిణం:** ఓపెన్ స్పేస్, **పడమర:** డోర్ నెం. 58-11-39 గల ఇల్లు, **ఉత్తరం:** కారిడార్ స్టెయిర్‌కేస్.

I. SATYA SAIRAM, Advocate
29-41-12, GF, Opp: District Court, Visakhapatnam. Cell: 92907 81381

తోకాడలో రోడ్లపై నీరు

రాకపోకలకు ప్రజల ఇబ్బందులు

ప్రజాశక్తి - గాజువాక : జివిఎంసి 71వ వార్డు పరిధి రెడ్డి తుంగ్లాం సచివాలయం పరిధిలోని తోకాడలో రోడ్లపై వర్షపు నీరు నిలువ ఉండడంతో స్థానిక ప్రజలు

రోడ్డుపైన చేరిన వర్షపు నీరు

రాకపోకలకు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. గతంలో అభివృద్ధి పనులలో భాగంగా మెయిన్ రోడ్డుకు ఆనుకొని ఉన్న ఓపెన్ డ్రెయిన్ పనులను సంబంధిత పబ్లిక్ వర్క్స్ అధికారులు గతంలో చేపట్టారు. సదరు కాంట్రాక్టరు వర్షా కాలంలో పనులు మొదలు పెట్టి మధ్యలోనే నిలిపివేశారు. అధికారులకు స్థానికులు ఫిర్యాదు చేయడంతో మరలా పనులు ప్రారంభించి పూర్తి చేశారు. ఈ పనులలో భాగంగా కాలువ ఎత్తు పెంచి నిర్మాణం చేపట్టారు. దీంతో వర్షాలు పడినప్పుడు రోడ్డు మీద నీరు కాలవలోకి చేరక రోడ్డు మొత్తం బురదమయమవుతోంది. కనీసం నడవలేని పరిస్థితి ఏర్పడుతోంది. కాలువ గట్టు మీద నుండి నడవడం ప్రమాదమైనప్పటికీ ప్రత్యామ్నాయం లేక తప్పనిసరి పరిస్థితుల్లో దానిపైనే నడవాల్సి వస్తోంది. కొన్ని సందర్భాల్లో జారిపడి ప్రమాదాలు జరుగుతున్నాయి. మెయిన్ రోడ్డుకు వీధులను అనుసంధానం చేస్తూ ఓపెన్ డ్రెయిన్ ఓవర్ పాత్‌కు ఒక ప్రక్క మాత్రమే కలిపారు. వాహనాలు, ప్రజలు నడవడానికి వేరే పక్కన మట్టి దిబ్బ వేసి వదిలేశారు. తీసిన మట్టి కాలువ పక్కన కుప్పలా వదిలేశారు. ఈ మధ్య వర్షాలకు కుప్ప మీద మట్టి కిందకు జారి ఇంబ్బందిగా ఏర్పడింది. పిజిఆర్ఎస్ ద్వారా స్థానికులు ఇటీవల ఫిర్యాదు చేశారు. రోడ్డు గ్రాంటు రాగానే పనులు మొదలుపెడతామని అధికారులు చెబుతున్నారు. తాత్కాలిక ఉపశమన చర్యలైనా తక్షణం చేపట్టి ప్రమాదాలు జరగకుండా చూడాలని స్థానికులు కోరారు.

ఈ రోడ్డుపై ప్రయాణ భయం

ఈ రోడ్డు మీద ప్రయాణం చేయాలంటే భయంగా ఉంది. ఇటీవల కురుస్తున్న వర్షాలకు రోడ్డు మొత్తం బురదమయమైంది. రోడ్డుపై వర్షం నీరు నిల్వ చేరి ఉంది. కాలువ గట్టు మీద నడవాలంటే జారిపడతామని భయంగా ఉంది. అధికారులు స్పందించి పనులు చేపట్టాలి.

రెడ్డి వెంకటలక్ష్మి, తోకాడ గ్రామం

బివిఎన్‌లో కూరగాయల దినోత్సవం

ప్రజాశక్తి -గాజువాక : జివిఎంసి 70వ వార్డు పరిధి చట్టివానిపాలెం భాస్కర్ విద్యా నికేతన్ స్కూల్‌లో సోమవారం కూరగాయల దినోత్సవం నిర్వహించారు. ముందుగా పాఠశాల డైరెక్టర్ పాలవలస భాస్కరరావు వివిధ రకాల కాయగూరలు గురించి విద్యార్థులకు వివరించారు. ఏయే కాయగూరల్లో ఏ విటమిన్లు, ఎటువంటి పోషక విలువలున్నాయో తెలియజేశారు. కేరట్‌లో విటమిన్ ఎ, ఆకుపచ్చని, ఉడికించిన కాయగూరల్లో విటమిన్ సి, చిక్కుడు జాతిలో విటమిన్ బి, ఇతర కాయగూరల్లో కె విటమిన్ సమృద్ధిగా ఉంటాయని వివరించారు. ముల్లంగిలో వుండే పీచు పదార్థాలు జీర్ణ వ్యవస్థకు ఏ విధంగా సహాయపడతాయో తెలియజేశారు. ఈ సందర్భంగా 1, 2 తరగతుల చిన్నారులు కేరట్, వంకాయ, క్యాబేజి, చిక్కుడు, బీట్‌రూట్, క్యాలీఫ్లవర్, బంగాళాదుంప, బీరకాయలు, ములగ, సొరకాయ, టమాటా, ఉల్లి తదితరాల ఆకృతులు పెయింటింగ్స్‌తో పాటు తయారుచేసి, అవి ఏ విధంగా ఆరోగ్యానికి దోహద పడతాయో వివరించారు. కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు కె.స్వాతి, కె.అపర్ణ, బి.సునీత పాల్గొన్నారు..

కెజిబివిల్లో 'సేవ్ ది గర్ల్ చైల్డ్'

ప్రజాశక్తి-యంత్రాంగం

ఆనందపురం : ఆనందపురం మండలం నేలేరు కస్తూరిబా గాంధీ బాలిక విద్యాలయంలో 'సేవ్ ది గర్ల్ చైల్డ్' కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా మండల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సిహెచ్‌ఓ శ్రీనివాస్ పాఠశాలను సందర్శించి బాలికల రక్షణ, విద్య, ఆరోగ్యం, సమాన హక్కుల ప్రాధాన్యతపై విద్యార్థినులకు అవగాహన కల్పించారు. బాలికల అభివృద్ధికి ప్రభుత్వం పెట్టిన పథకాలను పిహెచ్‌సి సిబ్బంది వివరించారు. కార్యక్రమంలో ఇన్‌ఛార్జి ప్రిన్సిపల్ షీలా పాల్గొన్నారు.

భీమునిపట్నం : స్థానిక కెజిబివిలో సోమవారం విద్యార్థినులకు పిహెచ్‌సి, యుపిహెచ్‌సి, ఐసిడిఎస్ సంయుక్తాధ్వర్యంలో అవగాహన కల్పించారు. భీమిలి యుపిహెచ్‌సి వైద్యులు కల్యాణ్ చక్రవర్తి, ఐసిడిఎస్ సూపర్‌వైజర్ బి.నాగమణి మాట్లాడుతూ, బాల్య వివాహాల వల్ల కలిగే అనర్థాలను వివరించారు. భ్రూణ హత్యలు, ఆడ పిల్లలపై అత్యాచారాలు, ఈవ్ టీజింగ్ వంటి ఘటనలను ఆత్మస్థైర్యంతో ఎదుర్కోవాలని సూచించారు. 'ఆడపిల్లలను రక్షించండి' అన్న నినాదంతో భారత ప్రభుత్వం ప్రచారం కల్పించాలన్న ఉద్దేశ్యంతో ఈ కార్యక్రమం చేపట్టినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ గంగాకుమారి, డబ్ల్యు హెచ్ ఎస్.లావణ్య, ఆశావర్కర్ నాగమణి తదితరులు పాల్గొన్నారు.

భీమిలి సాంస్కృతిక పారంపర్య మ్యాపింగ్

ప్రజాశక్తి-మధురవాడ : గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం స్కూల్ ఆఫ్ ఆర్కిటెక్చర్ బీఆర్క్, ఎంఆర్క్ విద్యార్థులు భీమిలి సంపన్న సాంస్కృతిక నిర్మాణాన్ని అర్థం చేసుకోవడం, దాన్ని పూర్తంగా డాక్యుమెంట్ చేయడం కోసం సోమవారం ప్రత్యేక కార్యక్రమాన్ని నిర్వహించారు. సాంస్కృతిక మ్యాపింగ్ ప్రాజెక్టులో భాగంగా భీమిలి ప్రాచీన తీర నగరపు ప్రత్యేకతను నిర్వచించే అనేక అంశాలను అధ్యయనం చేయడంతో పాటు సర్వేలు నిర్వహించారు. ఈ అధ్యయనం ద్వారా భీమిలి నిర్మిత వాతావరణం, సాంస్కృతిక పర్యావరణాన్ని విశ్లేషించారు. ఇందులో సహజ దృశ్యాలు, చారిత్రక వికాసం, ఆర్కిటెక్చరల్ టైపాలజీలు, సంప్రదాయ పల్లెలు, సముదాయ జీవితం వంటి అంశాలు ఉంటాయి. ఈ అధ్యయనంతో ప్రకృతి, చరిత్ర, మానవ చర్యలు కలిపి ఈ తీర ప్రాంత వారసత్వ పట్టణానికి ఎలా స్వరూపం ఇస్తాయో స్పష్టత ఇవ్వాలని అవగాహనకు వచ్చినట్లు విద్యార్థులు తెలిపారు. విద్యార్థులు భీమిలి చారిత్రక వీధుల్లో తిరుగుతూ డచ్ కాలనీయ శైలి నిర్మాణాలను, తీర ప్రాంతాలను, భూమి- సముద్రాల సజీవ మేళాన్ని స్కెచ్ చేశారు.

అడవివరం - దారపాలెం రోడ్డు పనులు వేగవంతం

ప్రజాశక్తి - ఆరిలోవ : అడవివరం నుండి దారపాలెం బిఆర్‌టిఎస్ రోడ్డులో పెండింగ్‌లో ఉన్న విస్తరణ పనులు వేగవంతం చేయాలని జివిఎంసి కమిషనర్ కేతన్ గార్గ్ ఇంజినీరింగ్ అధికారులను ఆదేశించారు. సోమవారం ఆ రోడ్డు పనులను ప్రధాన ఇంజినీరు పివివి.సత్యనారాయణరాజుతో కలిసి కమిషనర్ పరిశీలించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ, నవంబర్‌లో అంతర్జాతీయ భాగస్వామ్య సదస్సు విశాఖ వేదికగా జరుగుతున్నందున నగర సుందరీకరణ, రోడ్ల అభివృద్ధి, విస్తరణ పనులు వేగవంతం చేయాలని ఇంజినీరింగ్ అధికారులను ఆదేశించారు. రోడ్డు విస్తరణలో సింహాచలం ట్రాన్సిట్ కారిడార్‌లో కోల్పోయిన 27 ఆస్తులకు సంబంధించి స్థలాలను రోడ్డు మ్యాప్ ద్వారా పరిశీలించి టిడిఆర్‌ల జారీ ప్రక్రియకు ప్రతిపాదనలు సిద్ధం చేయాలని అసిస్టెంట్ సిటీ ప్లానర్ రామలింగేశ్వర్‌రెడ్డిని ఆదేశించారు. ఈ పర్యటనలో ఎ ర్యవేక్షక ఇంజినీరు కె.శ్రీనివాసరావు, జోనల్ కమిషనర్ హెచ్.శంకర్రావు, కార్యనిర్వాహక ఇంజినీరు దిలీప్, ఉప కార్యనిర్వాహక ఇంజినీరు ప్రవీణ్ పాల్గొన్నారు.

ఎన్ఎస్‌టిఎల్‌లో ఫుట్‌బాల్ టోర్నమెంట్

ప్రజాశక్తి -కరాస : డిఆర్‌డిఒ, ఎన్ఎస్‌టిఎల్ సంయుక్తంగా ఎన్ఎస్‌టిఎల్‌లో సెంట్రల్ జోన్ ఫుట్ బాల్ టోర్నమెంట్‌ను ఎన్ఎస్‌టిఎల్ డైరెక్టర్ డాక్టర్ అబ్రహం వర్గీస్, డిఆర్‌డిఒ డైరక్టర్ జనరల్ డాక్టర్ ఆర్‌వి.హరప్రసాద్ సోమవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, ఐదు రోజులుపాటు జరిగే లీగ్- కామ్ - నాకౌట్ టోర్నమెంట్‌లో 150 మంది ఆటగాళ్లతో 8 జట్లు పాల్గొంటున్నాయని తెలిపారు. పోటీల్లో పాల్గొన్న జట్లను వర్క్స్ కమిటీ శాస్త్రవేత్త డాక్టర్ హెచ్ఎన్.దాస్ స్వాగతించారు. ఈ కార్యక్రమంలో స్పోర్ట్స్ కమిటీ చైర్మన్ హేమంత్ బైస్, సీనియర్, జూనియర్ శాస్త్రవేత్తలు, యూనియన్ నాయకులు పాల్గొన్నారు.

శ్రీజకు ఘన స్వాగతం పలుకుతున్న కుటుంబికులు

శ్రీజకు ఘన స్వాగతం

ప్రజాశక్తి -గోపాలపట్నం : నగరానికి చెందిన దమ్ము శ్రీజకు సోమవారం విశాఖ విమానాశ్రయంలో ఘన స్వాగతం లభించింది. శ్రీజ తల్లిదండ్రులు దమ్ము శ్రీనివాసరావు, లావణ్యతో పాటు కుటుంబ సభ్యులు, స్నేహితులు హాజరై విమానాశ్రయంలో శ్రీజను స్వాగతించారు. ఘనంగా సత్కరించారు. కేకు కత్తిరించి శుభాకాంక్షలు తెలియజేశారు. అగ్నిపరీక్షతోపాటు కామనర్‌గా బిగ్‌బాస్‌లోకి ప్రవేశించిన శ్రీజ ఐదు వారాలపాటు అనేక టాస్కుల్లో ముందు వరుసలో నిలిచారు. బిగ్ బాస్ శివంగిగా కూడా శ్రీజ పేరు సంపాదించారు. ఓట్లు విషయంలో కూడా శ్రీజకు పెద్ద ఎత్తున ప్రజల మద్దతు లభించింది. తనకు అభిమానంతో ఓటు వేసి ఆదరించిన వారందరికీ శ్రీజ ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. శ్రీజను స్వాగతించిన వారిలో జాతీయ జర్నలిస్టుల సంఘం కార్యదర్శి గంట్ల శ్రీనుబాబు తదితరులు ఉన్నారు.

గూగుల్ రాకతో గేమ్ ఛేంజర్‌గా విశాఖ

ఎమ్మెల్యే గణబాబు

ప్రజాశక్తి -గోపాలపట్నం : విశాఖ నగరానికి గూగుల్ వంటి సాఫ్ట్‌వేర్ దిగ్గజ కంపెనీ రావడంతో విశాఖకు మహర్దశ వస్తుందని, ప్రభుత్వ విప్, స్థానిక ఎమ్మెల్యే పెతకంశెట్టి గణబాబు అన్నారు. ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో సోమవారం ఏర్పాటుచేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ, గతంలో చంద్రబాబు హైదరాబాద్‌కు మైక్రోసాఫ్ట్‌ను తీసుకొచ్చిన విధంగా, ఇప్పుడు విశాఖపట్నంలో గూగుల్‌తో ఒప్పందంతో మహానగరం ఒక గేమ్ ఛేంజర్‌గా మారుతుందని తెలిపారు. గత ప్రభుత్వం నిర్లక్ష్యం వల్ల రాష్ట్రానికి వచ్చే పెట్టుబడులు వెనక్కి వెళ్లినప్పటికీ, గత 16 నెలల్లో ముఖ్యమంత్రి చంద్రబాబు అనుభవం, విజన్‌తో పాటు తీసుకొచ్చిన 26 కొత్త పారిశ్రామిక విధానాలు, సింగిల్ విండో సిస్టమ్ ద్వారా భారీగా పెట్టుబడులు వస్తున్నాయని తెలిపారు. అమరావతిలో క్వాంటం వ్యాలీ, విశాఖలో గూగుల్ వంటి సంస్థలతో రాష్ట్రంలోని అన్ని ప్రాంతాలకు (అనంతపురం, ఉత్తరాంధ్ర) (అమరావతి)లో సుమారు రూ.11 లక్షల కోట్ల పెట్టుబడులు, 9 లక్షల ఉద్యోగ అవకాశాలు లభిస్తాయని చెప్పారు. కూటమి పాలనలో ఆంధ్రప్రదేశ్ అభివృద్ధి పథంలో నడిపిస్తూ సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో 90వ వార్డు టిడిపి కార్పొరేటర్ బొమ్మిడి రమణ, నాయకులు నరిపిన్ని సత్తిరాజు, యలమంచిలి ప్రసాద్, నరవ అనూష తదితరులు పాల్గొన్నారు.

సిఐటియు అఖిలభారత మహాసభను జయప్రదం చేయండి

గొడౌన్స్ యూనియన్ గౌరవాధ్యక్షులు జగ్గునాయుడు

ప్రజాశక్తి- ములగాడ : విశాఖలో 2025 డిసెంబర్ 31 నుండి 2026 జనవరి 4 వరకు జరిగే సిఐటియు 18వ అఖిల భారత మహాసభలను జయప్రదం చేయాలని గొడౌన్స్ యూనియన్ (సిఐటియు) గౌరవాధ్యక్షులు ఎం.జగ్గునాయుడు పిలుపునిచ్చారు. నేవల్ డాక్ యార్డ్ వద్దగల ధనరెడ్డి అండ్ గంగిరెడ్డి షిప్పింగ్ గొడౌన్స్ యూనియన్ జనరల్ బాడీ సమావేశం సోమవారం నిర్వహించారు. ఈ సందర్భంగా జగ్గునాయుడు మాట్లాడుతూ, నవ్యాంధ్రప్రదేశ్ ఏర్పడిన తర్వాత రాష్ట్ర పారిశ్రామిక రాజధాని విశాఖలో ప్రప్రథమంగా ఈ మహాసభలు జరగనున్నాయని, వీటి విజయానికి ప్రతి ఒక్కరూ అన్ని విధాలా సహకరించాలని విజ్ఞప్తి చేశారు. కేంద్రంలో మోడీ ప్రభుత్వం కార్మిక వర్గం అశేష త్యాగాలతో సాధించుకున్న 44 కార్మిక చట్టాల్లో 29 చట్టాలను నాలుగు లేబర్ కోడ్స్‌గా మార్చి కార్మికులను బానిసలుగా చేయడానికి పూనుకుందని విమర్శించారు. రాష్ట్రంలోని కూటమి ప్రభుత్వం కేంద్రంలోని బిజెపి ప్రభుత్వ బాటలోనే నడుస్తూ మే డే స్ఫూర్తితో సాధించుకున్న ఎనిమిది గంటల పనిదినాన్ని 10 నుంచి 13 గంటలకు పెంచి కార్మికులకు అన్యాయం చేస్తూ పెట్టుబడిదారులకు అనుకూలంగా వ్యవహరిస్తోందని మండిపడ్డారు. దేశ ఆర్థిక వ్యవస్థకు, ఉపాధి కల్పనకు, విశాఖ అభివద్ధికి మూల స్తంభాలుగా ఉన్న విశాఖపట్నం పోర్టు, స్టీల్ ప్లాంట్ తదితర ప్రభుత్వ రంగ సంస్థలను కేంద్ర మోడీ ప్రభుత్వం ప్రైవేటీకరిస్తున్నదని, వీటి రక్షణకు జరిగే ఉద్యమాల్లో గొడౌన్స్ కార్మికులు మరింత భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. గొడౌన్స్‌లో ముఠా కార్మికులంతా ఐక్యంగా ఉండి సిఐటియు నాయకత్వంలో రెండేళ్లకోసారి కార్మికులకు అనుకూలమైన వేతన ఒప్పందాలు చేసుకోవడం అభినందనీయమన్నారు. విడిఆర్, జిఆర్ఎస్ యాజమాన్యాలకు కార్మికులకు జరిగిన నూతన వేతన ఒప్పందం వివరాలను సంఘం అధ్యక్షులు పి.పైడిరాజు వివరించగా కార్మికులు ఆమోదించారు. యూనియన్ వర్కింగ్ ప్రెసిడెంట్ ఆర్.లక్ష్మణమూర్తి మాట్లాడుతూ, కార్మిక సమస్యలపై సిఐటియు నిరంతరం పోరాడుతోందన్నారు. 2026 జనవరి 4న విశాఖలో జరిగే ప్రదర్శన బహిరంగ సభలో పాల్గొనాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో యూనియన్ ప్రధాన కార్యదర్శి ఎం.సత్యనారాయణ, జాయింట్ సెక్రటరీ అల్లు వెంకటరమణ, ఆఫీసు బేరర్స్ జి.దేవుడుబాబు, జి.నాయుడు, ఎం.శ్రీనివాసరావు, మేస్త్రీలు, కమిటీ సభ్యులు, కార్మికులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న ఎం.జగ్గునాయుడు

వైద్య కళాశాలను ప్రభుత్వమే నిర్మించాలి

సిపిఎం ఆధ్వర్యాన నిరసన

ప్రజాశక్తి-అనకాపల్లి : మాకవరపాలెం వద్ద మెడికల్ కాలేజీని ప్రభుత్వమే నిర్మించి ప్రజలకు వైద్యాన్ని అందుబాటులోకి తీసుకురావాలని డిమాండ్ చేస్తూ సిపిఎం ఆధ్వర్యంలో సోమవారం ఆర్టీసి కాంప్లెక్స్ వద్ద నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కార్యదర్శి జి.కోటేశ్వరరావు మాట్లాడుతూ మాకవరపాలెం వద్ద మూడు స్లాబులు పూర్తయి, చాలా వరకూ పురోగమించిన తరువాత, నేడు అర్థాంతరంగా నిలిపివేయిందని తెలిపారు. దీనివల్ల ఇప్పటికే వెచ్చించిన సొమ్ము వృథా అవుతుందన్నారు. రాష్ట్రంలో ఇలాంటి పది మెడికల్ కాలేజీలను పిపిపి పద్ధతిలో ప్రైవేటువారికి ఇవ్వడం సరికాదన్నారు. ఈ మెడికల్ కాలేజీ పూర్తయితే యువతకు వైద్య విద్యలో అవకాశాలు పెరుగుతాయని, సుమారు 15వేల మందికి ప్రత్యక్షంగా, పరోక్షంగా ఉపాధి కలుగుతుందని తెలిపారు. సరిపడా వైద్య కాలేజీలు లేకపోవడంతో మన రాష్ట్రం, దేశం నుండి అనేక మంది విద్యార్థులు చైనా, ఉక్రెయిన్, ఆఫ్రికా వంటి సుదూర దేశాలకు డాక్టర్ చదువుకు వెళ్తున్నారని పేర్కొన్నారు. ఇటువంటి పరిస్థితుల్లో ప్రభుత్వ మెడికల్ కాలేజీల నిర్మాణం చాలా అభివృద్ధికర నిర్ణయమన్నారు. దీన్ని పిపిపి పద్ధతిలో నిర్మించడం వల్ల వైద్య విద్యను, వైద్య సేవల్ని వ్యాపారం చేయడమే అవుతుందని పేర్కొన్నారు. నూతనంగా ఏర్పడిన అనకాపల్లి జిల్లాలో ఒక్క ప్రభుత్వ ఇంజనీరింగ్ కాలేజీగాని, మెడికల్ కాలేజీ గాని లేవని, ఈ దృష్ట్యా చూసినా మాకవరపాలెం మెడికల్ కాలేజీ ప్రభుత్వ రంగంలో నిర్మాణం చాలా అవసరమని తెలిపారు. గ్రామీణ ప్రాంతంలో కాలుష్యరహిత వాతావరణంలో ఉన్న ఈ మెడికల్ కాలేజీ అటు విద్యకు, ఇటు వైద్యానికి మంచి అనువైన ప్రదేశమని, దీని నిర్మాణం ప్రభుత్వమే పూర్తి చేసి, సేవలు అందుబాటులోనికి తీసుకురావాలని డిమాండ్ చేశారు.

నిరసన కార్యక్రమం చేస్తున్న సిపిఎం నేతలు, కార్యకర్తలు

కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు ఆర్.శంకరరావు, గంటా శ్రీరామ్, గనిశెట్టి సత్యన్నారాయణ, జిల్లా కమిటీ సభ్యులు వివి.శ్రీనివాసరావు, ఆర్.రాము, అడిగర్ల రాజు, సీనియర్ నాయకులు కర్రి అప్పారావు, గండి నాయనబాబు, కె.ఈశ్వరరావు, కె.తెలయ్యబాబు, అప్పారావు తదితరులు పాల్గొన్నారు.

నల్లబ్యాడ్జీలు ధరించి నిరసన తెలుపుతున్న వైద్య సిబ్బంది

పిహెచ్‌సి డాక్టర్లకు మద్దతుగా నల్లబ్యాడ్జీలతో వైద్య సిబ్బంది నిరసన

ప్రజాశక్తి-కశింకోట : పిహెచ్‌సి వైద్యులు చేస్తున్న సమ్మెకు మద్దతుగా కశింకోట ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్య సిబ్బంది సోమవారం నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన తెలిపారు. ఈ సందర్భంగా రాష్ట్ర యునైటెడ్ మెడికల్ ఎంప్లాయిస్ యూనియన్ కోశాధికారి పిహెచ్.సత్యనారాయణ మాట్లాడుతూ పిహెచ్‌సి వైద్యులకు గతంలో మాదిరిగా 23 శాతం ఇన్ సర్వీసు కోటా కల్పించాలని, ప్రమోషన్ పాలసీ వేగవంతం చేయాలని, సమ్మెను పరిష్కారం చేయాలని కోరారు. కార్యక్రమంలో యు.ఫణి భూషణ్, టి.మురళీకృష్ణ, శివాజీ, విజయలక్ష్మి, సిబ్బంది పాల్గొన్నారు.

సహ చట్టంపై అవగాహన కల్పించాలి

ప్రజాశక్తి-దేవరాపల్లి : సమాచార హక్కు చట్టం వచ్చి 20 సంవత్సరాలు పూర్తయినా ఈ చట్టంపై అధికారులతో పాటు ప్రజలకు కూడా ప్రభుత్వాలు సరైన అవగాహన కల్పించకపోవడం దురదృష్టకరమని, వెంటనే అవగాహన కల్పించాలని ప్రజాస్వామ్య పరిరక్షణ ఐక్యవేదిక జిల్లా అధ్యక్షుడు కెవి రమణ అన్నారు. సోమవారం ఆయన స్థానిక విలేకరులతో మాట్లాడుతూ సమాచార హక్కు చట్టం ద్వారా పాలనలో పారదర్శకత, జవాబుదారీతనాన్ని అందించాలనే లక్ష్యంతో 2005లో అప్పటి కేంద్ర ప్రభుత్వం (యుపిఏ) ఈ చట్టాన్ని తీసుకువచ్చిందని తెలిపారు. తమ ఐక్యవేదిక ఆధ్వర్యంలో అవగాహన సదస్సులు నిర్వహిస్తామని రమణ తెలిపారు.

పిజిఆర్ఎస్ అర్జీలను వెంటనే పరిష్కరించాలి

ప్రజాశక్తి-అనకాపల్లి : ప్రజా సమస్యల పరిష్కార వేదికలో వచ్చిన అర్జీలపై నిర్ణీత గడువులోగా చర్యలు తీసుకోవాలని, పెండింగు అర్జీలను వెంటనే పరిష్కరించాలని జిల్లా కలెక్టరు విజయ కృష్ణన్ అధికారులను ఆదేశించారు. జిల్లా కలెక్టరు కార్యాలయ సమావేశ మందిరంలో సోమవారం నిర్వహించిన పిజిఆర్ఎస్ కార్యక్రమంలో జిల్లా విజయకృష్ణన్, డిఆర్‌ఒ వై.సత్యనారాయణరావు, ఎస్డీసీ రమామణి ప్రజల నుండి అర్జీలు స్వీకరించారు. ఈ సందర్భంగా కలెక్టరు మాట్లాడుతూ డివిజను, మండల స్థాయిలో నిర్వహించే పిజిఆర్ఎస్‌లో హెల్ప్ డెస్క్ ఏర్పాటు చేయాలని, వచ్చిన ప్రతి అర్జీని ఆన్లైన్ చేసి, రశీదు అందించాలని ఆదేశించారు. పరిష్కారం కాని దరఖాస్తులకు వివరంగా సమాధానం తెలియజేయడం ద్వారా ఐవిఆర్ఎస్‌లో ప్రజాభిప్రాయం సంతృప్తికరంగా వచ్చే విధంగా పనిచేయాలని సూచించారు.

ప్రజల సమస్యలు తెలుసుకుంటున్న కలెక్టర్ విజయ కృష్ణన్

రేషన్ డిపో మంజూరు చేయాలని నిరసన

వినతి పత్రం ఇస్తున్న వెంకన్న, గిరిజనులు

ప్రజాశక్తి-దేవరాపల్లి : మండలంలోని చింతలపూడి పంచాయితీకి రేషన్ డిపోను మంజూరు చేయాలని డిమాండ్ చేస్తూ సోమవారం చింతలపూడి సచివాలయం ఎదుట గిరిజనులు వర్షాన్ని సైతం లెక్క చేయకుండా పెద్ద ఎత్తున ధర్నా నిర్వహించారు. వీరికి ఏపి వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి డి.వెంకన్న, గిరిజన సంఘం జిల్లా ఉపాధ్యక్షులు బిటి.దొర మద్దతుగా నిలిచారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చింతలపూడి పంచాయతీ పరిధిలో నమ్మేద వీరభద్రపేట, బలిపురం, నేరేళ్లపూడి, బోడిగరువు, మదనగరువు, కొక్కిలబంద, జారురాయి, కొత్తవలస, కొత్తూరు, కోరాడ, చింతలపూడి, వంతివానిపాలెం తదితర గిరిజన గ్రామాలు ఉన్నాయని తెలిపారు. ఈ గ్రామాల గిరిజనులు తామరబ్బ పంచాయతీ ముకుందపురం గ్రామం వెళ్లి రేషన్ సరుకులు తెచ్చుకోవలసి వస్తుందని పేర్కొన్నారు. దీని వల్ల చింతలపూడి పంచాయితీలోని 12 గిరిజన గ్రామాల ప్రజలు ఒకరోజు పూర్తిగా కూలి పనులు మానుకొని రేషన్ డిపోకు వెళ్లి సరుకులు తెచ్చుకోవాల్సి వస్తోందని ఆవేదన వ్యక్తం చేశారు. బోడి గరువు, నేరేళ్లపూడి, వంతివానిపాలెం, మదనగరువు, కొక్కిలబంద గ్రామాల గిరిజనులు సుమారు 12 కిలోమీటర్ల దూరంలోని రేషన్ డిపోకు వెళ్లవలసి వస్తోందని, దీంతో వారంతా తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని వాపోయారు. చింతలపూడి పంచాయతీలో సుమారు 385 రేషన్ కార్డులు ఉన్నాయన్నారు. రోడ్డు సౌకర్యం, సిగ్నల్ సౌకర్యం, డిపోను వేరు చేయడానికి కావలిసిన రేషన్ కార్డులు ఉన్నాయి కాబట్టి చింతలపూడిలోనే ప్రత్యేక రేషన్ డిపోను ఏర్పాటు చేయాలని, దీనిపై జిల్లా కలెక్టర్ వెంటనే ప్రత్యేక చొరవ తీసుకోవాలని కోరారు. కార్యక్రమంలో యం.ఎర్రునాయుడు, జె.ఈశ్వరరావు, దేముడు, దాయిరి శ్రీను, మజ్జి శోభన్, జయరాం, రాము, అధిక సంఖ్యలో మహిళలు పాల్గొన్నారు.

వరి పంటకు తెగులు

పరిశీలించిన వ్యవసాయ శాస్త్రవేత్తలు

తెగులు సోకిన వరి పంటను పరిశీలిస్తున్న శాస్త్రవేత్తలు

ప్రజాశక్తి-కె.కోటపాడు : మండలంలోని సూరెడ్డిపాలెంలో పెన్నసోనా అనే రకం వరి పంటకు తెగులు సోకింది. దీనిని సోమవారం అనకాపల్లి ఆర్ఏఆర్ఎస్ శాస్త్రవేత్తలు పరిశీలించి రైతులకు పలు సూచనలు చేశారు. గ్రామానికి చెందిన ఈర్లే దేముడు 40 సెంట్లు భూమిలో పెన్నసోనా అనే కొత్తరకం వరి వేశాడు. చుట్టుపక్కల అన్ని పంట పొలాలు బాగున్నా ఈ పెన్నసోనా అనే రకం పంటకు పూర్తిగా తెగులు సోకి పాడైంది. ఈ విషయమై వివిధ దినపత్రికల్లో రావటంతో వ్యవసాయ శాస్త్రవేత్తలు డాక్టర్ భవాని, డాక్టర్ చంద్రశేఖర్, స్థానిక వ్యవసాయ అధికారి సోమశేఖర్ సూరెడ్డిపాలెంలో సోమవారం పంట పొలాలను పరిశీలించారు. పెన్నసోనా వరి రకం ఈ ప్రాంతానికి అనువు కాదని, భవిష్యత్తులో ఈ వరి రకం వేయొద్దని సూచించారు. పంటకు ఎక్కువగా సుడిదోమ పట్టిందన్నారు. సుడిదోమ నివారణకు ట్రైఫ్లూమిజోపైరం అనే మందును స్ప్రే చేయాలని సూచించారు. దీనివలన చుట్టుపక్కల పంటలకు సుడిదోమ సోకకుండా ఉంటుందన్నారు. ప్రైవేటు వర్తకులు సొంతంగా ఇచ్చే పురుగుమందులు వాడకుండా వ్యవసాయాధికారుల సూచనలు మేరకు మందులు స్ప్రే చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో స్థానిక వీఏఏ జనార్ధన్, పాల్గొన్నారు.

సిసి డ్రెయిన్ నిర్మాణానికి భూమి పూజ

ప్రజాశక్తి-కె.కోటపాడు : మండలంలోని ఆర్‌వై.అగ్రహారం గ్రామ పంచాయితీ శివారు ఉగ్గినవలస గ్రామంలో పంచాయితీ గ్రాంటు రూ.5 లక్షలతో సిసి డ్రెయిన్ నిర్మాణానికి ఆర్‌వై.అగ్రహారం గ్రామ సర్పంచ్ కన్నూరు లక్ష్మీ నాగభూషణం సోమవారం భూమి పూజ నిర్వహించారు. కార్యక్రమంలో ఉప సర్పంచ్ లెక్కల అచ్చిబాబు, గ్రామస్తులు లెక్కల శ్రీరామ్మూర్తి, చిరికి శ్రీరాము, గేదెల సింహాద్రప్పుడు, రెడ్డి అర్జున, రెడ్డి దేముడు, చిరికి సూర్యనారాయణ పాల్గొన్నారు.

ఓలలాడించిన ప్రదీప్ కుమార్ గానం

ప్రజాశక్తి-అనకాపల్లి : హైదరాబాద్‌కు చెందిన ప్రముఖ గాయకులు ప్రదీప్ కుమార్ ఆలపించిన సుమధుర హిందీ గీతాలు అనకాపల్లిలో సంగీత ప్రియులను ఓలలాడించాయి. ప్రదీప్ కుమార్ సంగీత విభావరి ఆద్యంతం ఆకట్టుకుంది. అలనాటి దిగ్గజ గాన గంధర్వుడు కిషోర్ కుమార్, కుమార్ సాను పాడిన ఎన్నో సూపర్ డూపర్ హిట్ చిత్రాల నుంచి ప్రదీప్ కుమార్ పాడిన పాటలు శ్రోతలను మైమరపించాయి. జూలీ ఐ లవ్ యు, మేరే దిల్ మే ఆజ్ క్యా హై వంటి ప్రతి పాట ఆహూతులను తన్మయత్వంలో ముంచెత్తాయి. ఆడిటర్ సూరి బాబు, దొడ్డి బాబు నేతృత్వంలో అనకాపల్లి పాలూరి చిదంబరం మెమోరియల్ రోటరీ కల్యాణ మండపంలో ఆదివారం రాత్రి ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమంలో శ్రీధరాల సుధాకర్, కే అచ్యుతరామయ్య, రిటైర్డ్ ఎమ్మార్వో వీరభద్రరావు, విశ్రాంత ఉపాధ్యాయులు, వయోవృద్ధుల అసోసియేషన్ అధ్యక్షులు గోరీపతి, ప్రసాద్ పాల్గొన్నారు.

విద్యార్థులకు ప్రతిభా అవార్డులు అందజేత

ప్రజాశక్తి-మునగపాక : మండలంలో 2024-25 సంవత్సరం పదవ తరగతిలో ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులకు బుద్ద పురోగామి (యుఎస్‌ఏ) తన తండ్రి బుద్ద పశుపతిరావు జ్ఞాపకార్థం ఉగాది ఫౌండేషన్ ద్వారా బుద్ద పశుపతిరావు మెమోరియల్ అవార్డ్సును సోమవారం మండలంలోని తోటాడ జెడ్‌పి హైస్కూల్‌లో అందచేశారు. 586 మార్కులతో మండలంలో ప్రథమ స్థానంలో నిలిచిన మునగపాక హైస్కూల్‌కు చెందిన ఆడారి లక్ష్మి గణేష్‌కు రూ.10 వేలు నగదు, మెమొంటో, తోటాడ హైస్కూల్లో ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాలు సాధించిన బొడ్డేడ మహిషా, మహాలక్ష్మి, కనిశెట్టి శశిధర్‌లకు రూ.10 వేలు, రూ.5వేలు, రూ.3వేలు చొప్పున నగదు, మెమొంటోలు అందచేశారు. 9, 8, 7, 6 తరగతుల్లో అత్యధిక మార్కులు సాధించిన లావేటి హారిణి, కొమ్మోజు గోపిక రేష్మ, పెంటకోట భావన, బొడ్డేడ వీర జస్వంత్‌లకు రూ.2 వేలు చొప్పున నగదు, మెమొంటో పంపిణీ చేశారు. ఆర్థికంగా వెనుకబడిన ఇద్దరు మెరిట్ విద్యార్థులు రాయవరపు యమున, మత్తుర్తి కావ్యలకు రూ.3 వేలు నగదు, మెమొంటో అందజేశారు. పాఠశాలకు రూ.50వేలు విలువ చేసే టేబుల్ టెన్నిస్ బోర్డు బహూకరించారు. పురోగామిని పాఠశాల ఉపాధ్యాయులు, ఎస్ఎంసి సభ్యులు ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో హెచ్ఎం కొల్చి రామలక్ష్మి, ఎస్ఎంసి ఛైర్మన్ కరణం సంతోష్, ఎంపీటీసీ మద్దాల వీరునాయుడు, దొడ్డి రమేష్, ఆడారి ఆనంద్ సన్యాసి నాయుడు, బొడ్డేడ శ్రీను, కాంగ్రెస్‌గుల శివ పాల్గొన్నారు.

జనరాజుదాస్ జయంతి వేడుకలు

ప్రజాశక్తి -మునగపాక : కీర్తిశేషులు పెంటకోట జనరాజుదాస్ 67వ జయంతి వేడుకలు ఆదివారం రాత్రి స్థానిక నందీశ్వర కళా ప్రాంగణంలో ఘనంగా జరిగాయి. ముందుగా ఆయన చిత్ర పటానికి అభిమానులు, నాయకులు పూలమాలలు వేసి నివాళి అర్పించారు. అనంతరం పలువురు వక్తలు మాట్లాడుతూ జనరాజుదాసు ఆర్‌ఈసిఎస్ ఛైర్మన్‌గా, పిఎసిఎస్ అధ్యక్షులుగా, నాటి ఉమ్మడి విశాఖ జిల్లా టిడిపి అధ్యక్షులుగా పలు పదవులు చేపట్టి అంకితభావంతో పని చేశారని కొనియాడారు. అనంతరం స్టార్ మేకర్ సత్యానంద్‌ను అదే వేదికపై గజమాలతో ఘనంగా సత్కరించారు. విజయవాడ శ్రీసాయిబాబా నాట్యమండలి వారు ప్రదర్శించిన జైహో శ్రీఛత్రపతి శివాజీ మహారాజ్ నాటకం ప్రేక్షకులను మంత్రముగ్ధులను చేసింది. కార్యక్రమంలో మాజీ మంత్రి దాడి వీరభద్రరావు, వైసీపీ అనకాపల్లి పార్లమెంటు నియోజకవర్గ సమన్వయకర్త బొడ్డేడ ప్రసాద్, వివి రమణమూర్తి (లీడర్), మాజీ మున్సిపల్ వైస్ ఛైర్మన్ విల్లూరి పైడారావు, బుద్ద శివాజీ, విల్లూరి వెంకట్రావు, పెంటకోట విజయ్, టెక్కలి పరశు రాం, దిమ్మల అప్పారావు, దాడి ముసలి నాయుడు, దొడ్డి శ్రీనివాసరావు, జగ్గారావు, కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

తహశీల్దారు కార్యాలయానికి మెరుగులు

ప్రజాశక్తి-కోటవురట్ల : మండల తహశీల్దారు కార్యాలయానికి మెరుగులు దిద్దుతున్నారు. మండల రెవెన్యూ వ్యవస్థ ఏర్పడిన తొలి నాళ్లలో 1986లో నిర్మించిన ఈ కార్యాలయంలో ప్రస్తుత తహశీల్దార్ తిరుమలబాబు చొరవతో టైల్స్ వేయించారు. ఇటీవల కాలంలో తహశీల్దారు కార్యాలయ గది అస్తవ్యస్తంగా ఉండడం, మరుగుదొడ్లు మరుగున పడిపోవడంతో వాటికి కూడా మరమ్మతులు చేయించారు. దీంతో కార్యాలయం కాస్త శుభ్రంగా కనిపిస్తోందని మండల వాసులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు.

కార్యాలయంలో టైల్స్ వేసిన దృశ్యం

బల్క్ డ్రగ్ పార్కును వెంటనే రద్దు చేయాలి

వినతిపత్రం ఇస్తున్న పడాల రాజారావు

పింఛను మంజూరు చేయాలని వినతి

ప్రజాశక్తి-బుచ్చయ్యపేట : తనకు వికలాంగు పింఛను మంజూరు చేయాలని కోరుతూ మండలంలోని నీలకంఠాపురం గ్రామానికి చెందిన పడాల రాజారావు సోమవారం మండల కేంద్రంలో జరిగిన పిజిఆర్ఎస్‌లో అధికారులకు వినతిపత్రం అందజేశారు. గతంలో ఆటో తోలుకుంటూ జీవన సాగించేవాడినని, ప్రమాదంలో తీవ్రంగా గాయపడిన కాలును వైద్యులు తొలగించారని, వైకల్యంతో తీవ్ర ఇబ్బంది పడుతున్నానని పేర్కొన్నారు. తన పరిస్థితిని పరిశీలించి పెన్షన్ మంజూరు చేయాలని మండల తహశీల్దార్ లక్ష్మి, ఎంపిడిఒ శివ నారాయణకు వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో సామాజిక కార్యకర్త నాగేశ్వరరావు పాల్గొన్నారు.

గంబూషియా చేపలు విడుదల

ప్రజాశక్తి-అనకాపల్లి : దోమల లార్వాను తినే గంబూషియా చేపలతో మలేరియా, డెంగ్యూ వంటి వ్యాధులను సమర్థవంతంగా అరికట్టవచ్చని జిల్లా రెవెన్యూ అధికారి వై.సత్యనారాయణరావు అన్నారు. కలెక్టరేట్ ప్రాంగణంలోని నీటి కొలనుల్లో సోమవారం గంబూషియా చేపలను వదిలారు. జిల్లాలో ఎంపిక చేసిన 295 నీటి నిల్వ కేంద్రాలు, చెరువులు, కొలనులు, నూతులలో 1,30,000 గంబూషియా చేపలను విడుదల చేసినట్లు ఆయన తెలిపారు. ఇళ్ల పరిసరాల్లో మురుగు నీరు నిల్వ ఉండకుండా ప్రతి ఒక్కరూ జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో జిల్లా పంచాయతీ అధికారి సందీప్, ముఖ్య ప్రణాళికాధికారి రామారావు, జిల్లా మలేరియా అధికారి వరహాల దొర, సహాయ మలేరియా అధికారి తదితరులు పాల్గొన్నారు.

కశింకోట : మండలంలోని బయ్యవరం చెరువులో దోమలు నివారణకు గంబూషియా చేప పిల్లలను సోమవారం వదిలారు. కార్యక్రమంలో జిల్లా మైనారిటీ సెల్ అధ్యక్షులు బాబర్, సిహెచ్.గీత సత్య ప్రసాద్, ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు.

దొంగ ఓట్లను అరికట్టాలని వినతి

ప్రజాశక్తి-పరవాడ : మండలంలోని ముత్యాలమ్మపాలెం గ్రామ పంచాయతీ పరిధిలో దొంగ ఓట్లును అరికట్టాలని కోరుతూ సోమవారం ఎంపిడిఒ కార్యాలయంలో జరిగిన పిజిఆర్ఎస్‌లో ఆంధ్రా మత్స్యకార జెఎసి జిల్లా అధ్యక్షుడు అర్జిల్లి అప్పలరాజు తహశీల్దారు నాగరాజుకు వినతిపత్రం సమర్పించారు. స్థానికంగా కొంతమంది నాయకులు, తమ అనుచరులు కలిసి బయటి ప్రాంతాల వారిని ఫేక్ ఆధార్, ఇతర ఐడిలతో ఓటర్ల జాబితాలో చేర్పుతున్నారని తెలిపారు. కొంతమంది అధికారులు, పోలింగ్ బూత్ ఏజెంట్లు కూడా ఈ అక్రమ చర్యలకు సహకరిస్తున్నారని, ఇలాంటి వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కోరారు.

కిడ్నీ వ్యాధిగ్రస్తులకు మందుల పంపిణీ

ప్రజాశక్తి-అనకాపల్లి రూరల్ : స్థానిక ఎన్టీఆర్ జిల్లా ఆసుపత్రిలో కిడ్నీ వ్యాధితో బాధపడుతున్న రోగులకు రూ.3500 విలువ చేసే మందులను ఆసుపత్రి డైరెక్టర్ ఆళ్ల రామచంద్రరావు తదితరులు సోమవారం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎమ్మెల్యే కొణతాల రామకృష్ణ కృషితో నెలనెలా ప్రతి కిడ్నీ బాధితుడికి మందులు అందజేస్తున్నట్లు చెప్పారు. ఎన్టీఆర్ ఆసుపత్రిలో ప్రస్తుతం ఐదు యూనిట్లు ఉన్నాయని, మరో రెండు యూనిట్లును మంజూరు చేయించారని చెప్పారు. అనకాపల్లిలోనే డయాలసిస్ సెంటర్‌ను అందుబాటులో తీసుకురావడంతో రోగులకు ఉపశమనం లభించిందన్నారు. ఈ కార్యక్రమంలో హాస్పిటల్ సూపరింటెండెంట్ డాక్టర్ కృష్ణారావు, డయాలసిస్ సెంటర్ ఇంచార్జ్ వీర, హాస్పిటల్ డైరెక్టర్లు తాడి శాంతి కుమారి రామకృష్ణ, డాక్టర్ డిడి నాయుడు, ఉల్లింగల రమేష్, గొర్ల శేఖర్, సిబ్బంది పాల్గొన్నారు.

మందులు అందజేస్తున్న రామచంద్రరావు, కృష్ణారావు తదితరులు

మాట్లాడుతున్న రైతు సంఘం జిల్లా అధ్యక్షులు అప్పారావు

ప్రజాశక్తి-అనకాపల్లి : నక్కపల్లి మండలం రాజయ్యపేటలో నిర్మించ తలపెట్టిన బల్క్ డ్రగ్ పార్కును వెంటనే రద్దు చేయాలని ఎపి రైతు సంఘం నాయకులు డిమాండ్ చేశారు. స్థానిక దొడ్డి రామునాయుడు భవన్లో సోమవారం జరిగిన విలేకరుల సమావేశంలో సంఘం జిల్లా అధ్యక్షులు కర్రి అప్పారావు, కోశాధికారి గండి నాయనబాబు మాట్లాడుతూ రాజయ్యపేట గ్రామంలో బల్క్ డ్రగ్స్ పార్కు వద్దంటూ నెల రోజులుగా శాంతియుతంగా చేస్తున్న పోరాటాన్ని అణచివేయాలనే కుట్రపూరితంగా రాష్ట్ర కూటమి ప్రభుత్వం తీవ్రంగా నిర్బంధాన్ని ప్రయోగిస్తుందని మండిపడ్డారు. గ్రామంలో నెల తరబడి సెక్షన్-30ని అమలు చేస్తున్నారని, పోలీసు పికెట్లు పెట్టి ప్రజానీకాన్ని భయభ్రాంతులకు గురిచేస్తున్నారని పేర్కొన్నారు. పోరాటానికి మద్దతు తెలుపుతున్న ఎపి రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం.అప్పలరాజు, ఇతర నాయకులను ప్రతి రోజు గృహ నిర్బంధం చేయడం సరికాదన్నారు. గ్రామం చుట్టూ పోలీసు పహారా పెట్టి, ప్రజలపై ఉక్కుపాదం మోపి వారి జీవించే హక్కును, నిరసన చేసే హక్కును హరించడం దారుణమన్నారు. ఈ అక్రమ నిర్బంధాన్ని వ్యతిరేకిస్తూ, మత్స్యకారుల పోరాటానికి మద్దతుగా ఈ నెల 15న జిల్లా వ్యాప్తంగా అన్ని మండలాల్లో రైతు సంఘం, ఇతర ప్రజా సంఘాల ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమాల్లో ప్రజలందరూ భాగస్వామ్యం కావాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో రైతు సంఘం నాయకులు కె.తేలయ్యబాబు, నాగిరెడ్డి సత్యనారాయణ, కె.సోమునాయుడు తదితరులు పాల్గొన్నారు.

సిపిఎం నేత అప్పలరాజు 8వ రోజూ గృహ నిర్బంధం

ప్రజాశక్తి-ఎస్.రాయవరం : నక్కపల్లి మండలంలో బల్క్ డ్రగ్స్ పార్క్ ఏర్పాటును వ్యతిరేకిస్తూ మత్స్యకారులు చేస్తున్న ఆందోళనకు మద్దతు తెలిపేందుకు వెళ్లనీయకుండా సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు ఎం.అప్పలరాజు 8వ రోజు కూడా పోలీసులు అడ్డుకున్నారు. మండలంలో పి.ధర్మవరంలోని అప్పలరాజు స్వగృహంలో ఆయన్ను పోలీసులు గృహ నిర్బంధం చేశారు. ఈ సందర్భంగా అప్పలరాజు మాట్లాడుతూ 30 రోజులుగా మత్స్యకారులు చేస్తున్న పోరాటాన్ని మద్దతు ఇవ్వకుండా పోలీసులు ఈ విధమైన నిర్బంధాలకు పాల్పడుతున్నారని, ఇది సరైన పద్ధతి కాదని పేర్కొన్నారు. వెంటనే నిర్బంధం విరమించుకొని మత్స్యకారులకు న్యాయం జరిగే విధంగా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

పట్టా ఇచ్చి న్యాయం చేయాలని ధర్నా

ధర్నా అనంతరం తహశీల్దారుకు వినతిపత్రం ఇస్తున్న దృశ్యం

ప్రజాశక్తి-కోటవురట్ల : మండలంలోని అన్నవరం గ్రామ రెవెన్యూ సర్వే నెంబర్ 259లో 2.50 ఎకరాల భూమిలో సుమారు 20 సంవత్సరాల నుండి జీడితోటలు సాగు చేస్తున్న ఫలసాయం అనుభవిస్తున్న పైల నాగేశ్వరరావుకు పట్టా ఇప్పించి న్యాయం చేయాలని కోరుతూ సిపిఐ ఆధ్వర్యాన స్థానిక తహశీల్దారు కార్యాలయం ఎదుట సోమవారం ధర్నా నిర్వహించారు. అనంతరం తహశీల్దారు తిరుమల బాబుకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా సిపిఐ జిల్లా కార్యదర్శి మాకిరెడ్డి రామునాయుడు, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా గౌరవాధ్యక్షులు కొండలరావు మాట్లాడుతూ నాగేశ్వరరావు సాగు చేస్తున్న ఈ భూమిని విశాఖపట్నానికి చెందిన ఎనరెడ్డి ముసలయ్య, రూపవతి, ఎనరెడ్డి అప్పలరెడ్డి పేరున మార్చేందుకు విఆర్ఒ, సచివాలయ సర్వేయర్ పలు దఫాలు పూనుకున్నారని, గడిచిన మూడేళ్లగా నాగేశ్వరరావును ఇబ్బందులకు గురి చేస్తున్నారని పేర్కొన్నారు. ఇటీవల నాగేశ్వరరావుపై బైండోవర్ కేసు కూడా నమోదు చేయించారని, భూమిలోకి వెళ్తే లక్ష రూపాయలు జరిమానా, శిక్ష పడే విధంగా కేసు నమోదు చేయించారని ఆవేదన వ్యక్తం చేశారు. విఆర్ఓ నూకరత్నం దీర్ఘకాలికంగా గ్రామంలోనే విధులు నిర్వహిస్తూ ఉద్దేశపూర్వకంగా రైతులను ఇబ్బందులకు గురి చేస్తున్నారని, ఆమెను విధుల నుంచి తప్పించి ఈ భూమిని సర్వే చేయాలని డిమాండ్ చేశారు. అలాగే నివాసయోగ్యం కాని కొండపోరంబోకు భూమిని రూ.30 లక్షలు వెచ్చించి జగనన్న కాలనీ నిర్మాణం కోసం కొనుగోలు చేశారని, దీనిపై సమగ్ర దర్యాప్తు చేయాలని కోరారు. కార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి నాగేశ్వరరావు, పెద్ద సంఖ్యలో రైతులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

మండల పరిషత్ నిధులతో వ్యాయామశాల నిర్వహణ

ప్రజాశక్తి-ఎస్.రాయవరం : స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మండల పరిషత్తు నిధులతో వ్యాయామశాలను నిర్మిస్తున్నట్లు వైస్ ఎంపిపి పోలిశెట్టి గోవిందరావు తెలిపారు. ఈ మేరకు పాఠశాలలోని గదులను సోమవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సుమారు రూ.3 లక్షలతో వ్యాయామశాల నిర్మాణం, మరో రూ.4 లక్షలతో స్కూల్‌ను బాగు చేయడానికి నిధులు వచ్చినట్లు తెలిపారు. కార్యక్రమంలో జేఈ పి.మూర్తి, డిఈ కే.గణేష్, పాఠశాల హెచ్ఎం ఎస్ రమణ పాల్గొన్నారు.

కొండ పోరంబోకు భూమి కబ్జాపై చర్యలు తీసుకోవాలి

ప్రజాశక్తి-సబ్బవరం : మండలంలోని అమృతపురం రెవెన్యూ పరిధిలోని సర్వే నెంబర్ 303/2 లో ప్రభుత్వ కొండ పోరంబోకు భూమిని కబ్జా చేసి షెడ్లు నిర్మాణం చేయడంపై చర్యలు తీసుకోవాలని టిడిపి మండల అధ్యక్షులు గండి ముత్యాల నాయుడు డిమాండ్ చేశారు. సర్వేనెంబర్ 303/2లో సుమారు 56.50 ఎకరాల కొండపోరంబోకు ప్రభుత్వ భూమి ఉండగా, ఇందులో 20 ఎకరాలను క్వారీ లీజుకి గతంలో మైనింగ్ అధికారులు అనుమతులు ఇచ్చారని తెలిపారు. అక్రమ గ్రావెల్ తవ్వకాలను నిలుపుదల చేయాలని, ఆక్రమణలను తొలగించాలని 2020లో స్థానికులు హైకోర్టులో రిట్ పిటిషన్ వేసినట్లు చెప్పారు. గ్రామానికి చెందిన కొంతమంది సుమారు 40 సెంట్లు కొండ పోరంబోకు భూమిని ఆక్రమించి శని, ఆదివారాల్లో అక్రమంగా షెడ్లు నిర్మిస్తున్నారని పేర్కొన్నారు. రెవెన్యూ అధికారులు తక్షణమే ఈ ప్రభుత్వ భూమి ఆక్రమణపై చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ విషయమై స్థానిక తహసీల్దార్ బి.చిన్నికృష్ణను వివరణ కోరగా సంబంధిత భూమిని మంగళవారం పరిశీలన చేసి రికార్డుల ప్రకారం దర్యాప్తు చేసి ప్రభుత్వ భూమిలో ఆక్రమణలు ఉన్నట్లయితే తొలగిస్తామని తెలిపారు.

ప్రభుత్వ భూములు ఆక్రమిస్తే చర్యలు

ప్రజాశక్తి-కోటవురట్ల : ప్రభుత్వ భూములు ఆక్రమిస్తే ఉపేక్షించేది లేదని మాకవరపాలెం తహసీల్దార్ వెంకటరమణ హెచ్చరించారు. మండలంలోని తామరం రెవెన్యూ సర్వేనెంబర్ 61/3లో 21 ఎకరాల భూమిలో గుర్తు తెలియని వ్యక్తులు జీడి మొక్కలు నాటారు. విషయం తెలుసుకున్న తహశీల్దార్ సోమవారం భూమి వద్దకు వెళ్లి మొక్కలను తొలగించి కార్యాలయానికి తరలించారు. ప్రభుత్వ భూములను ఆక్రమిస్తే క్రిమినల్ కేసులు నమోదు చేస్తామని స్పష్టం చేశారు. కార్యక్రమంలో రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

బాలికలు అన్ని రంగాల్లో రాణించాలి

ప్రజాశక్తి-అనకాపల్లి : బాలికలు అన్ని రంగాల్లో అభివృద్ధి సాధించేందుకు కృషి చేయాలని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ హైమావతి అన్నారు. అంతర్జాతీయ బాలికా దినోత్సవం స్థానిక జీవిఎంసి బాలికల ఉన్నత పాఠశాలలో సోమవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ బాలికలు శారీరకంగా, మానసికంగా ఎదిగేందుకు తోడ్పడాలన్నారు. లింగ వివక్షత చూపకుండా సేవ్ గర్ల్ భావనతో ఉండాలని సూచించారు. బాలికలు తమ హక్కుల పట్ల అవగాహన కలిగి ఉండాలన్నారు. జిల్లా లెప్రసీ అండ్ టిబీ అధికారి డాక్టర్ స్వప్న, డిఐఒ డాక్టర్ చంద్రశేఖర్ దేవ్ మాట్లాడారు. పాఠశాల ప్రధానోపాధ్యాయిని రుధిర రాణి, డెమో రమణ, హెచ్ఇ రమణమ్మ, పాఠశాల సిబ్బంది, విద్యార్థినులు పాల్గొన్నారు.

కశింకోట : మండలంలోని తాళ్లపాలెం ప్రాథమిక ఆరోగ్య కేంద్ర పరిధిలోని గురుకుల పాఠశాలలో సోమవారం సేవ్ గర్ల్ చైల్డ్ బాలికల సంరక్షణ, లింగవివక్షత రూపుమాపుటకై అవగాహనా సదస్సు నిర్వహించారు. ఇందులో ఇన్‌ఛార్జి డాక్టర్ ఎ.మోహన్ కిషోర్ మాట్లాడారు. కార్యక్రమంలో ఆరోగ్య బోధకులు ఎంఎస్‌వి.ప్రసాద్, ఎస్.చిలుకవేణి, బివిఎస్.సునీత, పి.శివరామకృష్ణ, సిబ్బంది పాల్గొన్నారు.

మునగపాక వాసికి ఇండియన్ మెడల్

ప్రజాశక్తి-మునగపాక : మండల కేంద్రం మునగపాక గ్రామానికి చెందిన పెంటకోట వెంకట శ్రీధర్ శాంతారామ్ ఉత్తమ సేవలకు గుర్తింపుగా అరుదైన గౌరవం లభించింది. రైల్వే ప్రొడక్షన్ ఫోర్స్ రైసింగ్ డే సందర్భంగా గుజరాత్‌లోని ఆర్పిఎఫ్ జోనల్ ట్రైనింగ్ సెంటర్లో సోమవారం కేంద్ర రైల్వే శాఖ మంత్రి అశ్విన్ వైష్ణవ్ చేతుల మీదుగా ప్రతిష్టాత్మకమైన ఇండియన్ మెడల్‌ను అందుకున్నారు. శాంతారామ్ ప్రస్తుతం కలకత్తాలోని ఆర్పిఎఫ్ డిఐజిగా విధులు నిర్వహిస్తున్నారు. శాంతారామ్‌కు ఇండియన్ మెడల్ రావడం పట్ల గ్రామస్తులు, కుటుంబీకులు అభినందనలు తెలియజేశారు.

శ్రీధర్ శాంతారామ్

టాలెంట్ టెస్ట్ విజేతలకు నగదు బహుమతులు

రూ.25వేలు గెలుసుకున్న నూకేష్

ప్రజాశక్తి-యలమంచిలి : యలమంచిలిలో విద్యార్థులకు ఎబి ఛారిటబుల్ ట్రస్ట్ నిర్వహించిన ఒలింపియాడ్ టాలెంట్ టెస్ట్ విజేతల వివరాలు ఆ సంస్థ చైర్మన్ స్వరూప్ సోమవారం విడుదల చేశారు. సీనియర్స్, జూనియర్స్ విభాగాల వారీగా మొత్తం ఆరుగురు విజేతలకు రూ.85 వేలు నగదు బహుమతులు, సర్టిఫికెట్లు అందించారు. సీనియర్స్ (ఇంటర్, డిగ్రీ) విభాగంలో ప్రథమ బహుమతి వాగ్దేవి జూనియర్ కళాశాల విద్యార్థి బి.శ్యామ్ నూకేష్ రూ.25 వేలు, ద్వితీయ స్థానం స్థానిక బాలికల హైస్కూలు ప్లస్ విద్యార్థిని టి.తేజస్విని రూ.15వేలు, తృతీయ స్థానం స్థానిక ప్రభుత్వ డిగ్రీ కాలేజీ విద్యార్థిని ముప్పిన శిరీష రూ.10 వేలు గెలుచుకున్నారు. ఇక జూనియర్స్ (8, 9, 10 తరగతులు) విజేతలుగా కె.సాయిగణేష్ మేఘన ప్రథమ (భవాని విద్యానికేతన్), ఎస్.యోచన ద్వితీయ (శ్రీచైతన్య), జెల్లా జ్యోతిక తృతీయ (శ్రీచైతన్య) నిలిచారు. వీరికి సర్టిఫికెట్లతో పాటు వరుసగా రూ.20 వేలు, రూ.10 వేలు, రూ.5వేలు చొప్పున చెక్కులు అందజేసినట్లు సంస్థ కోఆర్డినేటర్ నాగ శ్రీనివాస్ తెలిపారు.

బల్క్ డ్రగ్ వద్దంటే.. వద్దు..

ప్రజాశక్తి -నక్కపల్లి:బల్క్ డ్రగ్ రద్దు చేసే వరకు పోరాటాన్ని కొనసాగిస్తామని మత్స్యకారులు స్పష్టం చేశారు. మండలంలో మత్స్యకార గ్రామమైన రాజయ్యపేటలో బల్క్ డ్రగ్‌ను వ్యతిరేకిస్తూ మత్స్యకారులు తలపెట్టిన శాంతియుత రిలే దీక్షలు సోమవారం నాటికి 30వ రోజుకు చేరింది. వైసిపి రాష్ట్ర కార్యదర్శి వీసం రామకృష్ణ మత్స్యకారుల పోరాటానికి సంఘీభావం తెలిపి ఆందోళనలో పాల్గొన్నారు.బల్క్ డ్రగ్ ను వ్యతిరేకిస్తూ మత్స్యకారులు పెద్ద పెట్టున నినాదాలు చేశారు. బల్క్ డ్రగ్ ఏర్పాటు చేసి తమ పొట్ట కొట్టొద్దన్నారు. బల్క్ డ్రగ్ ఏర్పాటు చేస్తే తమ జీవితాలు పూర్తిగా నాశనం అవుతాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికే హెట్రో కంపెనీ కాలుష్యం కారణంగా పూర్తిగా నష్టపోయామన్నారు. వైసిపి రాష్ట్ర కార్యదర్శి వీసం రామకృష్ణ మాట్లాడుతూ, మత్స్యకారుల జీవన విధానాన్ని దృష్టిలో పెట్టుకుని బల్క్ డ్రగ్ ను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో వైసిపి నాయకులు తళ్ల భార్గవ్, మత్స్యకార నాయకులు సోమేశ్వరరావు, మైలపల్లి మహేష్, బి బాబ్జి, పిక్కి తాతీలు, చేపల సోమేష్, వి.అప్పలరాజు, కాశీరావు, జి.రాజశేఖర్, బి అప్పలరాజు, నానాజీ, కాశీ తదితరులు పాల్గొన్నారు.

ఆందోళన చేపడుతున్న మత్స్యకారులు

మాట్లాడుతున్న కొండలరావు

ఓటు చోరీపై సంతకాల సేకరణ

ప్రజాశక్తి -మాడుగుల:ఓటు చోరీ కేసు విషయంలో ఎలక్షన్ కమిషన్ బిజెపికి తొత్తుగా వ్యవహరించిందని మాడుగుల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి పడాల కొండలరావు తెలిపారు. సోమవారం మాడుగుల కేంద్రంలో పార్టీ నాయకులు, కార్యకర్తలతో సమావేశం నిర్వహించారు. రాహుల్ గాంధీ ఓట్ చోరీ విషయంలో ఎలక్షన్ కమిషన్ తప్పిదాలను బయట పెట్టినప్పటికీ మోడీ ప్రభుత్వం కనీసం స్పందించలేదన్నారు. బిజెపికి ఎన్నికల కమిషన్ తొత్తుగా వ్యవహరించిన విషయమై ప్రజల నుంచి 300 వరకు సంతకాల సేకరణ చేశారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ నాయకులు యేసురాజు, పిల్ల అప్పారావు, రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

విఆర్‌కు నక్కపల్లి సిఐ

ప్రజాశక్తి -నక్కపల్లి:మత్స్యకారులు తలపెట్టిన బల్క్ డ్రగ్ ఉద్యమ పరిణామాలతో నక్కపల్లి సిఐ కుమారస్వామిని పోలీస్ ఉన్నతాధికారులు వీఆర్‌లో ఉంచారు. మండలంలోని మత్స్యకార గ్రామమైన రాజయ్యపేటలో బల్క్ డ్రగ్ ను వ్యతిరేకిస్తూ మత్స్యకారులు 30 రోజుల నుండి రిలే దీక్షలు చేపట్టారు. రోజురోజుకు మత్స్యకారులు ఉద్యమాన్ని ఉధృతం చేస్తున్నారు. దీనిలో భాగంగా జరిగిన పరిణామాలపై ఉన్నతాధికారులు సిఐ కుమారస్వామి పై వేటు వేసినట్లు తెలుస్తుంది. రాష్ట్ర హోంమంత్రి వంగలపూడి అనిత ను గ్రామంలో మత్స్యకారులు అడ్డుకోవడం, ఆదివారం మత్స్యకారులు హైవేను దిగ్బంధం చేయడం వంటి పరిణామాలు దృష్ట్యా సిఐను విఆర్‌లో ఉంచారు.

కొలువుదీరిన కొత్త ఉపాధ్యాయులు

రావికమతంలో విధుల్లో చేరుతున్న టీచర్

ప్రజాశక్తి-రావికమతం: 2025 డీఎస్సీలో రావికమతం మండలంలో 34 ఉపాధ్యాయులు విధుల్లో చేరానని మండల విద్యాశాఖ అధికారులు లింగమూర్తి, బ్రహ్మాజీలు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, ఉపాధ్యాయ ఖాళీలను పూర్తి చేయగలగామని తెలిపారు. ఉపాధ్యాయులు అందరూ బాధ్యతాయుతంగా అంకితభావంతో పనిచేసి, ఉన్నత స్థాయి అధికారులు వద్ద, ప్రజా ప్రతినిధులు, విద్యార్థులు తల్లిదండ్రుల వద్ద, మన్ననలు పొందాలన్నారు.

కోటవురట్ల : మెగా డీఎస్సీ ద్వారా ఎంపికైన ఏడుగురు కొత్త ఉపాధ్యాయులు మండలానికి వచ్చినట్లు ఎంఈఓ రామారావు తెలిపారు. ఆ మేరకు వారికి ప్రభుత్వ ఉత్తర్వులతో పాటు సర్వీస్ రికార్డు కూడా అందజేశారు. ఈ సందర్భంగా రామారావు మాట్లాడుతూ ఉపాధ్యాయవృత్తి ఎంతో పవిత్రమైనదని, విద్యార్థుల విద్యాభివృద్ధికి పాటుపడాలని కోరారు. కార్యక్రమంలో పలు ఉపాధ్యాయ సంఘం నాయకులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

డ్రోన్‌తో స్ప్రేయింగ్ చేస్తున్న సిబ్బంది

డ్రోన్‌తో స్ప్రేయింగ్

ప్రజాశక్తి-రోలుగుంట:మండలంలోని శరభవరం గ్రామంలో బిఆర్‌సి సెంటర్ ఓనర్ బొబ్బిలి సాంబమూర్తి ప్రకృతి సిద్ధంగా తయారు చేసిన కషాయాలను వరి పొలాలకు డ్రోన్ ద్వారా స్ప్రే చేశారు. డ్రోన్ ద్వారా స్ప్రే చేయడంతో అతి తక్కువ సమయంలో పొలం అంతా స్ప్రే అవుతుందని ఆయన తెలిపారు. ప్రకృతి సిద్ధంగా తయారు చేసిన కషాయాల వాసన ఎక్కువగా ఉండటంతో ఇబ్బందిగా ఉందన్నారు. డ్రోన్ ద్వారా కషాయాలు పిచికారి చేయడంతో చాలా బాగుందని రైతులు అభిప్రాయపడుతున్నారు. ఈ కార్యక్రమంలో డివిజనల్ మాస్టర్ ట్రైనర్ నాగేశ్వరరావు, యూనిట్ ఇన్చార్జ్ మోదినాయుడు, నిర్మల, ప్రకృతి వ్యవసాయ కార్యకర్తలు, రైతులు పాల్గొన్నారు.

నకిలీ మద్యంపై వైసిపి నిరసనలు

మాడుగులలో వినతిపత్రాన్ని ఇస్తున్న వైసిపి నేతలు

రాష్ట్రంలో నకిలీ మద్యాన్ని అరికట్టాలని డిమాండ్ చేస్తూ వైసిపి ఆధ్వర్యాన పలుచోట్ల సోమవారం ర్యాలీలు, ధర్నాలు చేశారు.

ప్రజాశక్తి-నర్సీపట్నంటౌన్: వైసీపీ రాష్ట్ర అధ్యక్షులు వైయస్. జగన్మోహన్ రెడ్డి పిలుపుమేరకు మాజీ ఎమ్మెల్యే పెట్ల ఉమాశంకర్ గణేష్ ఆధ్వర్యంలో నకిలీ మద్యం అరికట్టాలంటూ నర్సీపట్నం ఎక్సైజ్ కార్యాలయం వద్ద సోమవారం నిరసన తెలిపారు. అనంతరం ఎక్సైజ్ సీఐకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే గణేష్ మాట్లాడుతూ, రాష్ట్రంలో తెలుగుదేశం ప్రభుత్వ హయాంలో నకిలీ మద్యం కుటీర పరిశ్రమలా మారిందన్నారు. రాష్ట్రంలోని అన్ని ప్రాంతాల్లో నకిలీ మద్యాన్ని తయారు చేసి ప్రజల ప్రాణాలను తీస్తున్న పరిస్థితి ఉందన్నారు. మాకవరపాలెంకు చెందిన టీడీపీ నాయకులు కొన్ని కోట్ల రూపాయల విలువ చేసే కల్తీ మద్యం తయారు చేశారన్నారు. కేవలం పది రూపాయలకే బాటిల్ తయారు చేసి 100కు విక్రయిస్తున్నారన్నారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఫ్లైర్ పర్సన్ బోడపాటి సుబ్బలక్ష్మి, వైసిపి మున్సిపాలిటీ అధ్యక్షులు ఏకా శివ, నర్సీపట్నం ఎంపిపి సుర్ల రాజేశ్వరి పాల్గొన్నారు.

మాడుగుల:నకిలీ మద్యం అరికట్టి, గ్రామాల్లో బెల్ట్ షాపులను తొలగించాలని మాజీ ఉప ముఖ్యమంత్రి బూడి ముత్యాల నాయుడు డిమాండ్ చేశారు. మాడుగుల ఎక్సైజ్ పోలీస్ స్టేషన్ ఎదుట నిరసన చేపట్టి సిఐ ఉపేంద్రకు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా బూడి మాట్లాడుతూ, నకిలీ మద్యంతో అధికార పార్టీ నేతలు స్కాలతో దొరికినా చర్యలు తీసుకోకపోవడం విడ్డూరమన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర మహిళా విభాగ వర్కింగ్ ప్రెసిడెంట్ ఈర్లే అనురాధ, మాడుగుల ఎంపీపీ తాళ్లపరెడ్డి రాజారామ్, వైస్ ఎంపీపీలు పోలిమేర విజయలక్ష్మి, కొత్తపల్లి శ్రీనివాస్, వైసిపి మండల అధ్యక్షుడు పెదబాబు, సర్పంచ్ ఎడ్ల కళావతి, ఉప సర్పంచ్ జవాదు వరహాలు, జిల్లా ఆర్యవైశ్య సంఘం ఉపాధ్యక్షుడు శ్రీనాథ్ శ్రీనివాసరావు, సిడిసి చైర్మన్ సుంకర శ్రీనివాసరావు పాల్గొన్నారు.

పాయకరావుపేట : నకిలీ మద్యానికి వ్యతిరేకంగా వైసిపి ఆధ్వర్యాన సోమవారం స్థానిక వై జంక్షన్ నుంచి ఎక్సైజ్ పోలీస్ స్టేషన్ వరకు భారీ ర్యాలీ నిర్వహించారు. అనంతరం సీఐకి వినతిపత్రాలు సమర్పించారు. కార్యక్రమంలో వైసిపి అనకాపల్లి పార్లమెంట్ సమన్వయకర్త బొడ్డేడ ప్రసాద్, పాయకరావుపేట సమన్వయకర్త కంబాల జోగులు, రాష్ట్ర కార్యదర్శులు చిక్కాల రామారావు, వీసం రామకృష్ణ, నాలుగు మండలాల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

సీతమ్మధార : బిర్లా జంక్షన్ నుండి మాధవధారలోని ఎక్సైజ్ డిప్యూటీ కమిషనర్ కార్యాలయం వరకు వైసిపి జిల్లా అధ్యక్షులు కెకె.రాజు ఆధ్వర్యాన ఆ పార్టీ నాయకులు, కార్యకర్తలు ర్యాలీ చేశారు. అనంతరం ఎక్సైజ్ డిప్యూటీ కమిషనర్ కార్యాలయంలో వినతిపత్రం అందజేశారు. ముందుగా డాక్టర్ బిఆర్.అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో కటుమూరి సతీష్, బాణాల శ్రీనివాసరావు, అల్లు శంకరరావు తదితరులు పాల్గొన్నారు.

వేపగుంట: పెందుర్తి మాజీ ఎమ్మెల్యే అన్నంరెడ్డి అదీప్ రాజ్ ఆధ్వర్యాన ఆ పార్టీ నాయకులు, కార్యకర్తలు కలిసి దుర్గానగర్‌లో గల ఎక్సైజ్, ప్రోహిబిషన్ స్టేషన్ వరకు ర్యాలీ నిర్వహించారు. అనంతరం పెందుర్తి ఎక్సైజ్ ఎస్ఐ జి.శ్రీనివాసరావుకు వినతి పత్రం అందించారు. ఈ కార్యక్రమంలో శరగడం చినఅప్పలనాయుడు, గండి రవికుమార్, కోడిగుడ్ల దేవీసాంబ పాల్గొన్నారు.

భీమునిపట్నం : వైసిపి భీమిలి నియోజకవర్గ కమిటీ ఆధ్వర్యంలో చిన్న బజారు జంక్షన్ వద్ద ఉన్న వైఎస్ రాజశేఖర రెడ్డి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం ర్యాలీగా ప్రోహిబిషన్ అండ్ ఎక్సైజ్ స్టేషన్ కు చేరుకొని ధర్నా చేశారు. ప్ల కార్డులు ప్రదర్శించి నిరసన తెలిపారు. అనంతరం ప్రోహిబిషన్ అండ్ ఎక్సైజ్ స్టేషన్ సిఐ శ్రీనివాసరావుకు వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ సమన్వయకర్త మజ్జి శ్రీనివాసరావు, దంతులూరి వెంకట శివ సూర్య నారాయణరాజు, దౌలపల్లి కొండబాబు తదితరులు పాల్గొన్నారు.

విశాఖ కలెక్టరేట్ : వైసిపి ఆధ్వర్యాన విశాఖ నగరంలోని జగదాంబ జంక్షన్‌లో వినూత్నరీతిలో నిరసన తెలిపారు. నకిలీ మద్యం సేవించి మరణించిన వారి వలే పడి ఉన్న వారితో ప్రదర్శన చేపట్టారు. మాజీ ఎమ్మెల్యే వాసుపల్లి గణేష్ కుమార్ మాట్లాడారు. ఆ పార్టీ రాష్ట్ర క్రిస్టియన్ మైనార్టీ సెల్ చైర్మన్ జాన్ వెస్లీ, పలువురు కార్పొరేటర్లు పాల్గొన్నారు.

నిరసన తెలియజేస్తున్న వైద్య సిబ్బంది

వైద్య సిబ్బంది నిరసన

ప్రజాశక్తి-గొలుగొండ:ప్రభుత్వ వైద్యులు తమ సమస్యల పరిష్కారం చేయాలని నిరవధిక సమ్మె చేస్తున్న విషయం తెలిసిందే. ఈ మేరకు గొలుగొండ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్య సిబ్బంది సమ్మె చేస్తున్న డాక్టర్లకు సంఘీభావంగా సోమవారం నల్లబ్యాడ్జీలు ధరించి నిరసన తెలియజేశారు. ప్రభుత్వం తక్షణమే స్పందించి వైద్యుల సమస్యలను పరిష్కరించాలని వారు డిమాండ్ చేశారు.

కెజిబివిలో మెనూపై ఆరా

ప్రజాశక్తి-దుంబ్రిగుడ:మండల కేంద్రంలోని కస్తూరిబా గాంధీ బాలికల పాఠశాలలో జిల్లా ఎస్ఎస్ఎ ఏపిసి డాక్టర్ స్వామి నాయుడు సోమవారం సందర్శించి పరిశీలించారు. ఈ సందర్భంగా పాఠశాలలో విద్యార్థులకు పెడుతున్న భోజన మెనూను పరిశీలించి నాణ్యత ప్రమాణాలను పరిశీలించారు. మెనూ నాణ్యతగా ఉండటంతో సంతృప్తి వ్యక్తం చేశారు. అనంతరం తరగతి గదుల్లో వెళ్లి విద్యార్థులకు బోధిస్తున్న విద్యా ప్రమాణాలపై అడిగి తెలుసుకుని పాఠశాల రికార్డులను పరిశీలించారు.

మండల సమావేశంలో రగడ

- సమస్యలపై అధికారులను నిలదీసిన సభ్యులు

సమస్యలపై అధికారులను నిలదీస్తున్న సభ్యులు

ప్రజాశక్తి- మాడుగుల: ప్రయాణించేందుకు కూడా వీలు లేని విధంగా ఆర్ అండ్ బి రోడ్లు పరిస్థితి ఉందని, దానిపై అధికారులు చర్యలు తీసుకోకుండా నిర్లక్ష్య వైఖరి వ్యవహరించడం ఏమిటంటూ ప్రజాప్రతినిధులు అధికారులపై తీవ్రస్థాయిలో మండిపడ్డారు. అదేవిధంగా వ్యవసాయ రైతులకు సకాలంలో యూరియా అందించడంలో విఫలమైన అధికార్ల నిర్లక్ష్య వైఖరి పై మండిపడ్డారు. ఈ విషయమై అధికారులు, ప్రజా ప్రతినిధుల మధ్య తీవ్ర వాగ్వాదం చోటుచేసుకుంది. సోమవారం స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో కొంకి అప్పారావు ఆధ్వర్యంలో ఎంపీపీ రాజారామ్ అధ్యక్షతన జరిగిన సర్వసభ్య సమావేశంలో పలు సమస్యలపై ప్రశ్నించారు. రోడ్లు గుంతలతో ప్రయాణికులకు ఇబ్బందికరంగా ఉందని పాద చారులు కూడా నడిచేందుకు అవకాశం లేకుండా పోయిందని ఆగ్రహం వ్యక్తం చేశారు.కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి రెండేళ్లు కావస్తున్నప్పటికీ కనీసం రోడ్లు నిర్మాణం చేపట్టడంలో ఇంత నిర్లక్ష్యమా అని ప్రజా ప్రతినిధులు అధికారులపై మండిపడ్డారు. దీనిపై జిల్లా అధికారులు చర్యలు తీసుకునే విధంగా తీర్మానం సిద్ధం చేసి త్వరితగతిన పనులు పూర్తి చేయాలని ఈ సందర్భంగా ఎంపీపీ కోరారు. వర్షాల కారణంగా రోడ్లు మరమ్మత్తు పనులు చేపట్టలేక పోతున్నామని, తాత్కాలికంగా చేయించి త్వరలో పూర్తిస్థాయిలో బీటీ రోడ్డు నిర్మాణం చేపడతామని, ఈ విషయాన్ని ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్తామని అండ్ బి శాఖ అధికారిని చెప్పారు. జగనన్న కాలనీ ఇల్లు విషయమై అధికార ప్రతిపక్ష పార్టీ ప్రజా ప్రతినిధుల మధ్య కాసేపు ఘర్షణ చోటుచేసుకుంది. ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ పుప్పాల అప్పలరాజు, వైస్ ఎంపీపీలు పొలిమేర విజయలక్ష్మి, కొత్తపల్లి శ్రీనివాస్, తహసిల్దార్ కే.రమాదేవి మండలంలో ఎంపిటిసిలు, సర్పంచులు, అధికారులు పాల్గొన్నారు.

మినీ అంగన్వాడీ వర్కర్లకు ప్రమోషన్లు ఇవ్వాలి

ప్రజాశక్తి-పాడేరు: అల్లూరి జిల్లాలో ప్రభుత్వ నిబంధనల ప్రకారం అన్ని అర్హతలు ఉన్న మినీ అంగన్వాడీ వర్కర్లకు ప్రమోషన్లు కల్పించాలని అల్లూరి జిల్లా కలెక్టరేట్ వద్ద సోమవారం పెద్ద ఎత్తున నిరసన చేపట్టారు. అనంతరం సిఐటియు, అంగన్వాడీ వర్కర్ల, హెల్పర్ల అసోసియేషన్ ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర దినేష్ కుమార్, ప్రాజెక్ట్ డైరెక్టర్‌కి వినతిపత్రం అందించారు. కలెక్టర్ కార్యాలయం ముందు మినీ అంగన్వాడి వర్కర్లు, సిఐటియు ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున నిరసన తెలిపారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి వి.ఉమామహేశ్వరరావు, రంపచోడవరం ఏరియా కార్యదర్శి వెంకట్, ఏపీ అంగన్వాడి వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు భాగ్యలక్ష్మి, దురియ నాగమ్మ, నిర్మల, రాజేశ్వరి మాట్లాడారు. పాడేరు డివిజన్ పరిధిలో 150 మంది. రంపచోడవరం డివిజన్ పరిధిలో 79 మంది అర్హులైన మినీ అంగన్వాడీ వర్కర్లకు ప్రమోషన్ కల్పించలేదని వారు చెప్పారు. వెంటనే వీరికి ప్రమోషన్లు కల్పించాలని డిమాండ్ చేశారు. అంగన్వాడి వర్కర్లకు వేతనాలు పెంచాలని, గ్రాడ్యుటి సౌకర్యం కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రాణి, శ్రీదేవి భారతి, తదితరులు పాల్గొన్నారు.

ఎండిఎం కార్మికులు, స్కూల్ ఆయాలకు

వేతన బకాయిలు చెల్లించాలని ధర్నా

అనకాపల్లి డిఇఒ కార్యాలయం ఎదుట ధర్నా చేస్తున్న మిడ్డేమీల్స్ కార్మికులు, స్కూల్ శానిటేషన్ ఆయాలు

ప్రజాశక్తి-అనకాపల్లి : మధ్యాహ్న భోజన పథకం కార్మికులు, స్కూలు ఆయాలకు బకాయిల జీతాలు తక్షణమే చెల్లించాలని కోరుతూ డిఇఒ కార్యాలయం వద్ద సిఐటియు ఆధ్వర్యంలో సోమవారం ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎపి మధ్యాహ్న భోజన పథకం కార్మికుల యూనియన్ (సిఐటియు) రాష్ట్ర అధ్యక్షులు గూనూరు వరలక్ష్మి మాట్లాడుతూ కార్మికులకు ప్రతినెల వేతనాలు చెల్లించడంలో రాష్ట్ర ప్రభుత్వం విఫలమవుతుందన్నారు. ఈ పథకంలో ఒంటరి మహిళలు, పేద మహిళలు పని చేస్తున్నారని, ప్రతినెల వేతనాలు ఇవ్వకపోతే వారు ఎలా బతకాలని ప్రశ్నించారు. అలాగే మధ్యాహ్న భోజన పథకం బిల్లులు కూడా సకాలంలో చెల్లించడం లేదని, దీనివల్ల కార్మికులు అప్పులు ఊబిలో కూరుకుపోతున్నారని, మానసిక ఒత్తిడి లోనవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రమాద బీమా సౌకర్యం కల్పించాలని, ఉద్యోగ భద్రత, కనీస వేతనాలు ఇవ్వాలని, గ్యాస్ ప్రభుత్వమే సరఫరా చేయాలని, కనీస వేతనాలు అమలు చేయాలని, రాజకీయ వేధింపులు అక్రమ తొలగింపులు ఆపాలని, 9, 10 తరగతులకు వంట చేస్తున్న కార్మికులకు వేతనాలు నిర్ణయించి అమలు చేయాలని డిమాండ్ చేశారు. పాఠశాలలో పనిచేస్తున్న శానిటేషన్ కార్మికులను నాలుగో తరగతి ఉద్యోగులుగా గుర్తించాలని, ప్రతి 100 మందికి ఒక వర్కర్‌ని ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో లక్ష్మి , ఎస్‌కేబిబి, సుభద్ర, శానిటేషన్ కార్మికులు యూనియన్ జిల్లా కార్యదర్శి పి.జానకి, అధ్యక్షురాలు కే శివలక్ష్మి, జిల్లా కమిటీ సభ్యులు రవి శ్రీదేవి, అధిక సంఖ్యలో కార్మికులు పాల్గొన్నారు.

ఉపాధి హామీ కూలీలకు ఇకెవైసి పూర్తి చేయాలి

- నవంబరు నుండి ముఖ అధారిత హాజరు తప్పనిసరి

- జిల్లా కలెక్టరు విజయ కృష్ణన్

ప్రజాశక్తి-అనకాపల్లి

ఉపాధి హామీ కూలీలకు నవంబరు నెల నుండి ముఖ అధారిత హాజరు తప్పనిసరి అని, ఈ నేపథ్యంలో అవసరమైన ఇ-కెవైసీ వెంటనే పూర్తి చేయాలని జిల్లా కలెక్టరు విజయ కృష్ణన్ అధికారులను ఆదేశించారు. కలెక్టరు కార్యాలయం నుండి సోమవారం మండల స్థాయి అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి ఉపాధి హామీ పథకంపై సమీక్ష నిర్వహించారు. నిర్దేశించిన లక్ష్యాలపై, వాటి సాధనపై సమీక్షించారు. సమావేశంలో జిల్లా కలక్టరు మాట్లాడుతూ ప్రతి మండలానికి ఒక మేజిక్ డ్రయిన్ పూర్తి చేయాలని, లక్ష్యం మేరకు ఉపాధి హామీ కూలీలను సమీకరించాలని, వారికి కనీస వేతనం అందేలా పనులు కల్పించాలని సూచించారు. ఇంటి నిర్మాణాలకు సంబంధించి 90రోజుల పనిదినాలు కల్పించాలన్నారు. పిఎంఎవై 1.0 పథకం 2025 డిసెంబరు నాటికి పూర్తికానున్నందున లబ్ధిదారులు ప్రతి ఒక్కరు ఈ పథకాన్ని సద్వినియోగం చేసుకొనేలా చర్యలు చేపట్టాలన్నారు. ఉపాధి హామీ ద్వారా 2000 ఎకరాలలో పండ్ల మొక్కలు నాటడం లక్ష్యం కాగా లక్ష్యానికి మించి 2050 ఎకరాలలో పనులు చేయడం జరిగిందని, వాటిని సంబంధిత యాప్ నందు నమోదు చేయాలని సూచించారు. మండలాలకు మంజూరు చేసిన నీటికుంటలు, పశువుల షెడ్లు పనులు మొదలు పెట్టి పూర్తిచేయాలన్నారు. సోషల్ ఆడిట్‌లో గుర్తించిన రికవరీలు వసూలు చేయాలన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా 3లక్షల ఇళ్ళ గృహప్రవేశాల కార్యక్రమానికి జిల్లా స్థాయి కార్యక్రమం పాయకరావుపేట మండలం నామవరం గ్రామం లే అవుట్‌లో నిర్వహించడం జరుగుతుందని, అందులో మౌలిక సదుపాయాలు పూర్తిచేయాలని అదికారులను ఆదేశించారు. సమావేశంలో గృహనిర్మాణశాఖ ప్రాజెక్టు డైరెక్టరు శ్రీనివాస్, డ్వామా పిడి పూర్ణిమాదేవి, డిపిఒ సందీప్, ఇతర అదికారులు, ఎంపిడిఒలు పాల్గొన్నారు.

సత్తా చాటిని విద్యార్థినులు

రాష్ట్ర స్థాయి పోటీల్లో విద్యార్థినుల సత్తా

ప్రజాశక్తి -నర్సీపట్నంటౌన్: తూర్పుగోదావరి జిల్లా రాజమండ్రిలోని ఎస్కేవీటీ పాఠశాలలో ఈనెల 11, 12 తేదీల్లో నిర్వహించిన 69వ రాష్ట్ర స్థాయి ఉషు ఛాంపియన్షిప్‌లో నర్సీపట్నం విద్యార్థినులు తమ ప్రతిభను చాటి 6 పతకాలు సాధించారు. ఈ పోటీల్లో అండర్17 బాలికల విభాగంలో 3 స్వర్ణ పతకాలు, 3 కాంస్య పతకాలు సాధించారు. 70 కేజీల విభాగంలో సకిరెడ్డి హరిణి 65 కేజీల విభాగంలో లండ ఐశ్వర్య 60 కేజీల, బొమ్మల ప్రేమ జ్యోతి 50, నూక గీతాంజలి 48, ముత్యాల కుసుమవర్ధిని 45 కేజీల విభాగంలో సత్తా చాటారు. బి.ఆర్. అంబేద్కర్ సోషల్ వెల్ఫేర్ స్కూల్కు చెందినవారు కాగా, ఒకరు జెడ్‌పి గర్ల్స్ హైస్కూల్, నర్సీపట్నంకు చెందిన విద్యార్థిని. నేషనల్ స్కూల్ గేమ్స్ పోటీలకు అర్హత సాధించారు.ఈ విజేతలు ఈనెల చివరిలో జమ్మూ కాశ్మీర్‌లో జరగనున్న 69వ జాతీయ స్థాయి స్కూల్ గేమ్స్ పోటీల్లో పాల్గొననున్నారని కె. రమేష్ తెలిపారు.

సంతకాల సేకరణ చేపడుతున్న నేతలు

మెడికల్ కాలేజీలపై సంతకాల సేకరణ

ప్రజాశక్తి-గొలుగొండ : వైసీపీ హయాంలో నిర్మించిన మెడికల్ కళాశాలలను కూటమి ప్రభుత్వం ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా గొలుగొండలో సోమవారం కోటి సంతకాల సేకరణ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా గొలుగొండ జెడ్పీటీసీ సుర్ల వెంకట గిరిబాబు మాట్లాడుతూ మెడికల్ కళాశాలలను పీపీపీ పద్ధతిలో ప్రైవేటీకరణ చేయడం సమంజసం కాదన్నారు. గత ప్రభుత్వం ప్రజాఆరోగ్యాన్ని దృష్టిలో పెట్టుకొని మెడికల్ కళాశాలలను నిర్మిస్తే కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఈ కళాశాలను ప్రైవేటుపరం చేసి పేదలకు వైద్య వైద్య విద్యకు దూరం చేస్తుందని విమర్శించారు. ఇప్పటికైనా కూటమి ప్రభుత్వం ఈ నిర్ణయాన్ని విరమించుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు ఫాణి శాంతారామ్, వైస్ ఎంపిపి సుర్ల ఆదినారాయణ, సర్పంచ్‌లు, ఎంపిటిసిలు, నాయకులు పాల్గొన్నారు.

సాగు రైతులకు పట్టాలివ్వాలి

ప్రజాశక్తి-అరకులోయరూరల్: అరకులోయ మండలం పెదలబుడు మేజర్ పంచాయతీ నువ్వగుడ, లింబగుడ గ్రామానికి చెందిన రైతులకు జిరాయితి పట్టాలు మంజూరు చేయాలని సిపిఎం మండల కార్యదర్శి కె.రామారావు డిమాండ్ చేశారు. సోమవారం నువ్వగూడ, లింబగూడ గ్రామంలో సిపిఎం మండల కార్యదర్శి కె రామారావు, పేసా కమిటీ ఉపాధ్యక్షుడు కిల్లో జగన్నాథం, కె మగ్గన్న పర్యటించి రైతుల సమస్యలను అడిగితెలుసున్నారు. అనంతరం జిరాయితీ పట్టాలు ఇవ్వలేదని దీంతో ప్రభుత్వం పంపిణీ చేస్తున్న రైతు భరోసా, వివిధ పథకాలకు దూరమవుతున్నామని రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. ఆ సందర్భంగా సిపిఎం మండల కార్యదర్శి కె రామారావు, పేసా కమిటీ ఉపాధ్యక్షుడు కిల్లో జగన్నాథం మాట్లాడుతూ, దశాబ్దాల కాలం గడిచినా నేటికీ సాగు చేస్తున్న రైతులకు పట్టాలు ఇవ్వలేదని తెలిపారు.గాడుగుడ, డొలిగూడ, బిస్టుగుడ, నువ్వాగుడ, లింబగూడ గ్రామాలకు పట్టాలు ఇవ్వకుండా నిలిపివేశారన్నారు.అధికారుల నిర్లక్ష్య కారణంగానే పట్టాలు జాప్యం జరుగుతుందని తెలిపారు.